జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 313, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -17 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న

జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి

- 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న ఏపీ సీఎం
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన
- ఉండవల్లిలోని తన నివాసంలో నివాళులు అర్పించిన చంద్రబాబు

ఏఐ రేసు రసవత్తరం...
రెండు కొత్త మోడళ్లను తీసుకువచ్చిన చైనా సంస్థ

చాట్ జీపీటీ రాకతో ఏఐ రంగంలో భారీ కుదుపు

ఏఐ బాట పడుతున్న టెక్ దిగ్గజాలు

తాజాగా ఎల్నీ 4.5, ఎక్స్ 1 మోడళ్లను ఆవిష్కరించిన బైదూ

అమెరికాను వణికించిన భీకర తుపాను.. 34 మంది మృతి

పెనుగాలులకు ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు

వంద కి.మీ. వేగంతో వీచిన గాలులకు రోడ్లపై వాహనాలు బోల్తా

మిన్నెసొటా, సౌత్ డకోటాలకు పొంచి ఉన్న మంచు తుఫాన్ ముప్పు

ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ

- సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం
- అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు ఒప్పందం

హైదరాబాద్ : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమా వేశంలో మిగతా..2లో

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హైదరాబాద్ : కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో మిగతా..2లో

టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు

పదహారు రోజుల పాటు జరగనున్న ఎగ్జామ్స్

ఏపీలో పరీక్ష రాయనున్న 6.5 లక్షల మంది విద్యార్థులు

రేవంత్‌ను దించే దాకా.. కేసీఆర్‌ను సీఎం చేసే దాకా..
పోటీ పడి పని చేస్తాం : హరీశ్‌రావు

హైదరాబాద్ : ఈ రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్ రెడ్డిని దించేదాకా.. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేదాకా నేను, కేటీఆర్ పోటీ పడి పని చేస్తామని మిగతా..2లో

పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



- ఏపీలో మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు టెన్త్ క్లాస్ పరీక్షలు
- టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న నారా లోకేశ్
- సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన

'దోచుకున్న డబ్బుతో మా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు'

- రెండు సార్లు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన బుద్ధి రావట్లేదు
- రాష్ట్ర విభజన జరిగిన నాడు తెలంగాణ ధనిక రాష్ట్రం
- పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనల్లో భాగంగా సీఎం రేవంత్‌తో సహా కాంగ్రెస్ నేతలు వరంగల్ పర్యటనలో
- తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయంటే దానికి కారకులు గత పాలకులే'

అసలు కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమన్నారు మంత్రి సీతక్క

కాళేశ్వరం కాదది..
కూలేశ్వరం : సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందామని.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్

- తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ జిల్లా...
- తెలంగాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చిం
- గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం సరిపోవడం లే
- ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం
- రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణామాఫీలు చేశాం
- తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్య కారణం అయిన నియామకాలు చేపట్టి పూర్తి చేస్తున్నాం

హైదరాబాద్ : : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లును రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి యోధులు పాలించిన గడ్డ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ జిల్లా అని కొనియాడారు.

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెడుగుడు ఆడారు: ఎమ్మెల్యే కడియం

ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..

మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు..7 ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు

తన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను తీర్చేందుకు స్పెషల్ ఫండ్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎంను కోరారు

భారీగా ఎండ కొడుతున్నప్పటికీ.. పెద్ద మొత్తంలో సభకు వచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు



జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు
: పవన్ కల్యాణ్ పై షర్మిల విమర్శలు

- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు

అమరావతి : జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొది లేశారని... మిగతా..2లో

ప్రజాభవన్ లో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభంపై డిప్యూటీ సీఎం సమీక్ష

- ఈ పథకానికి ప్రభుత్వం అప్లికేషన్లు స్వీకరించి, అర్హులను ఎంపిక చేయనుంది
- రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్ ల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనున్నారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది

హైదరాబాద్ : : మహాత్మ జ్యోతి బాపులే ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించబోయే మిగతా..2లో

ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...

మొదటి పేజి తరువాయి

అమ రావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు హడ్కో.. ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది. ఏపీ సీఎం చంద్రబాబు సమక్షంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్(హడ్కో), సీఆర్డీఏ మధ్య ఒప్పందం జరిగింది. ఉండవల్లి అధికారిక నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ, మునిసిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ ఒప్పందం మేరకు అమరావతి నిర్మాణాలకు హడ్కో రూ.11,000 కోట్లు రుణం అందించనుంది. జనవరి 22న ముంబయిలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో అమరావతి రాజధానికి నిధుల మంజూరుకు అంగీకారం తెలిపారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు సీఆర్డీఏతో హడ్కో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం పూర్తయిన నేపథ్యంలో త్వరలో రాజధాని నిర్మాణ పనులకు నిధులు విడుదల కానున్నాయి. ఈ ఒప్పందం కోసం హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ శనివారం విజయవాడ చేరుకున్నారు. ఆయనకు మంత్రి నారాయణ, ఎంపీ బాలశౌరి ఘనస్వాగతం పలికారు.

గతేడాది సమావేశం

అమరావతికి రుణంపై గతేడాది అక్టోబరులోనే మంత్రి నారాయణ హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠతో సమావేశమయ్యారు. రుణం మంజూరుపై చర్చించారు. హడ్కో నుంచి రుణం విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, నిధుల వినియోగంపై మంత్రి నారాయణ హడ్కోకు వివరించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అమరావతి రాజధాని పనులు స్పీడందు కున్నాయి. కూటమి ప్రభుత్వం రాగానే...జంగిల్ క్లియరెన్స్

చేపట్టింది. ఒక్కొక్కటిగా రాజధాని పనులు చేపడుతున్నారు. కేంద్రం కూడా అమరావతికి ఆపన్నహస్తం అందిస్తుంది.

అమరావతి ఓఆర్ఆర్

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ జరిగేలా అనుమతించాలని.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ 70 మీటర్ల వెడల్పుతో భూసేకరణకు అనుమతించింది. కానీ భవిష్యత్ అవసరాలకు అది సరిపోదని.. గతంలో తాము కోరినట్లు 150 మీటర్లు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ విజ్ఞప్తి చేసింది. దీనిపై కేంద్రం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొంది. అమరావతి రింగ్ రోడ్డు.. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 189.4 కిలోమీటర్ల మేర ఉండనుంది. ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ ఓఆర్ఆర్ ఎలైన్మెంట్‌కు.. అప్రూవల్ కమిటీ డిసెంబరు 20న ప్రాథమిక ఆమోదం తెలిపింది. 70 మీటర్ల వెడల్పుతో.. 1,702 ఎకరాల మేర భూసేకరణకు మోర్త్ అనుమతించింది. నిర్మాణ వ్యయం, భూసేకరణ, ఇతర అనుమతులకు అయ్యే ఖర్చులు అన్నింటినీ కలిపి ప్రాజెక్టు వ్యయం రూ.16 వేల 310 కోట్లుగా అంచనా వేసింది.

ఏఐ రేసు రసవత్తరం...

రెండు కొత్త మోడళ్లను తీసుకువచ్చిన చైనా సంస్థ

న్యూఢిల్లీ : కృత్రిమ మేధ (ఏఐ) రేసులో ఇటీవల కొత్త మోడళ్ల రాక ఎక్కువైంది. చాట్ జీపీటీ రాకతో ఏఐ రంగంలో పెను సంచలనం నమోదైంది. అక్కడ్నించి గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్... ఇలా ప్రఖ్యాత టెక్ సంస్థలన్నీ ఏఐ బాట పట్టాయి. ఈ వరుసలోనే చైనా సెర్చింజన్ సంస్థ బైదూ రెండు కొత్త ఏఐ మోడళ్లను తీసుకువచ్చింది. ఎర్నీ 4.5, ఎర్నీ ఎక్స్ 1 పేరిట ఈ రెండు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బాట్లను ఆవిష్కరించింది. ప్రతి అంశాన్ని అర్థం చేసుకుని, విశ్లేషించగల సామర్థ్యం తమ ఏఐ మోడళ్లకు ఉందని బైదూ వెల్లడించింది. తమ రెండు ఏఐ మోడళ్లకు మల్టీ మోడల్ సామర్థ్యం ఉందని, అద్భుతమైన మెమరీ, అధిక ఐక్యూ వీటి సొంతం అని పేర్కొంది. టెక్స్ట్, ఫొటోలు, వీడియోలు, ఆడియోలు... ఇలా అనేక రకాల డేటాను విశ్లేషించగలదని పేర్కొంది. ముఖ్యంగా ఎర్నీ ఎక్స్1 మోడల్ ఏ విషయాన్నయినా అర్థం చేసుకుని ప్రణాళికలు రచించగలదని బైదూ వివరించింది. అటానమస్ ఎబిలిటీతో కూడిన తొలి డీప్ థింకింగ్ మోడళ్లలో ఎక్స్1 ఒకటని వెల్లడించింది.

అమెరికాను వణికించిన భీకర తుపాను.. 34 మంది మృతి

న్యూఢిల్లీ : అగ్రరాజ్యం అమెరికాను భీకర తుపాను వణికించింది. పెద్దఎత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. మిస్సౌరీ లోని బేకర్స్‌ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో కారణంగా 12 మంది మృతిచెందినట్లు స్టేట్ హైవే పెట్రోల్ అధికారులు తెలిపారు. ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ కౌంటీలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఎనిమిది కౌంటీల్లో 50 మందికిపైగా గాయపడినట్లు ఆర్కాన్సాస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కౌంటీల్లో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు. విద్యుత్ లైన్లు, చెట్లు కూలిపోయాయని ఆర్కాన్సాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ ఒక ప్రకటనలో తెలిపింది. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. టెక్సాస్ పాన్‌హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో దుమ్ము తుపాను కారణంగా జరిగిన కారు ప్రమాదాల్లో ఏడుగురు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఇక మిసిసిపీలో ఆరుగురు మృతి చెందారు. అమెరికా వ్యాప్తంగా బలమైన గాలుల ప్రభావం వల్ల అనేక ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. అంతేకాకుండా 100కి పైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. శనివారం సంభవించిన టోర్నడోల కారణంగా తూర్పు లూసియానా, మిస్సిస్సిప్పి, అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా పాన్‌హ్యాండిల్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి : ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు. ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు.. అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మొదటి పేజి తరువాయి

కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతం లో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని,ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి.. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఆప్యాయత ప్రేమాభిమానాలు ఉన్న ఉద్యోగ చదువుల రీత్యా పిల్లలు తమతో ఉండే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా, రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు. కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. సమాజానికి విద్య వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభిప్రాయం తెలిపారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. సమాజం లో విశ్రాంత ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగుల పై అభిమానంతో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు. ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తిని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుసని విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు. కాగ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉద్యోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏ లు , ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్తరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనే పల్లి శ్రీని వాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాద్యులు ఉన్నారు.

పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

అమరావతి : ఏపీలో రేపటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. కాగా, ఏపీలో ఈసారి పదో తరగతి పరీక్షలకు మొత్తం 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొత్తం 6 సబ్జెక్టులకు గాను 7 పేపర్లు పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

: పవన్ కల్యాణ్ పై షర్మిల విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు ఆయన మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించు కున్నట్టు కనిపిస్తోందని పేర్కొ న్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

'దోచుకున్న డబ్బుతో మా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు'

వరంగల్:: గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయిలు దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ దోచుకున్న డబ్బుతో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టలాని బీఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనల్లో భాగంగా సీఎం రేవంత్ తో సహా కాంగ్రెస్ నేతలు వరంగల్ పర్యటనలో ఉన్నారు. దీనిలో భాగంగా పొంగులేటి శ్రీనివాస్.. బీఆర్ఎస్ లక్ష్యంగా విమర్శనాస్త్రాలు సంధించారు. 'కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. రెండు సార్లు ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన బుద్ధి రావట్లేదు.రాష్ట్ర విభజన జరిగిన నాడు తెలంగాణ ధనిక రాష్ట్రం. నిజాలు బయటపడతాయని కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడడు. బీఆర్ఎస్ శాసన సభ్యులు అహంకార పూరితంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీ బయట బావ, బామ్మర్దులు సొల్లు మాటలు మాట్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎందుతున్నాయంటే దానికి కారకులు గత పాలకులే' అని ధ్వజమెత్తారు పొంగులేటి

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం.. సామాజిక న్యాయం

అసలు కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమన్నారు మంత్రి సీతక్క. ఇంటింటికి ఒక్క ఉద్యోగం అని రంగుల ప్రపంచం కేసీఆర్ చూపించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్12 నెలల్లోనే 57 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఉద్యోగాలు ఇస్తుంటే కళ్లల్లో ప్రతిపక్షాలు నివ్వులు పోసుకుంటున్నాయన్నారు. సంవత్సరంలో రూ. 23, 600 కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చాం. పరీక్షలు రాయకుండానే పేపర్లు లీకైన చరిత్ర బీఆర్ఎస్ ది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ అభివ1ద్ధిలో అగ్రగామి అని సీతక్క స్పష్టం చేశారు.

టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మ.12:45 గంటల వరకు పరీక్ష జరగనుంది. పదహారు రోజుల పాటు జరగనున్న ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 6,49,275 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికోసం 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎండలు విపరీతంగా పెరిగిపోవడంతో పరీక్ష కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి సెంటర్ లో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేర్చేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంతేకాకుండా పదో తరగతి హాల్ టికెట్ చూపించి ఏ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు స్వచ్ఛంద సంస్థలు కూడా పదో తరగతి విద్యార్థుల కోసం రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నాయి.ఢ

కాళేశ్వరం కాదది.. కూలేశ్వరం : సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రూ.800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలం గాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చిందని మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంటు ఇస్తున్నామని, డిస్కంలకు బకాయిలు పెటా ర్రని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీలు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్య కారణం అయిన నియామకాలు చేపట్టి పూర్తి చేస్తున్నామని, ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్ర ఆదాయం సరి పోవడం లేదని.. అయినా ప్రజలకు సంక్షేమ పథకాలకు ఒక్క రూపాయి కూడా ఆపడం లేదని అన్నారు. కడి యం శ్రీహరి నిజమైన నాయకుడు అని, తనకోసం ఎలాంటి పైరవీలు చేయరని.. ప్రజలకోసం పథ కాలు ఇవ్వమని, వాటికి నిధులు ఇవ్వండి అని మాత్రమే అడుగుతారని అన్నారు. కడియం కావ్య ను ఎంపీగా గెలి పించి పార్లమెంటుకు పంపితే.. కేంద్రంతో కొట్లాడి వరంగల్ కు ఎయిర్పోర్టును, భాజీపేట రైల్వే డివిజన్ ను తీసుకు వచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టారని.. కనీసం మూడేళ్లు కూడా ఆ ప్రాజెక్టు ఆగ లేదని మండిపడ్డారు. అది కాళేశ్వరం కాదని.. కూలేశ్వరం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందామని.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ విసి రారు.

ప్రజాభవన్ లో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభంపై డిప్యూటీ సీఎం సమీక్ష

మొదటి పేజి తరువాయి

రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం విధి విధానాలపై చర్చించారు. నిరుద్యోగుల కోసం తీసుకొస్తున్న ఈ పథకానికి ప్రభుత్వం అప్లికేషన్లు స్వీకరించి, అర్హులను ఎంపిక చేయనుంది. రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్ ల ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యకమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు పాల్గొని పథకం ప్రారంభోత్సవం చేయనున్నారు. కాగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ కార్పొరేషన్లు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 5 వరకు రాష్ట్రంలోని యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్లతో ప్రభుత్వ రాయితీ రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించింది.

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెడుగుడు ఆడారు: ఎమ్మెల్యే కడియం

హైదరాబాద్ : : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లో పర్యటించారు. ఈ సందర్భంగా.. ఆయన రూ.800 కోట్ల అభివృద్ధి పనుల కు శ్రీకారం చుట్టారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందజేశారు. మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు..7 ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను తీర్చేందుకు స్పెషల్ ఫండ్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎంను కోరారు. అలాగే గత ప్రభుత్వ అసమర్థత వల్ల.. నాలుగు నియోజకవర్గాలకు ఉపయోగకరంగా మారే ప్రాజెక్ట్ నిలిచిపోయిందని.. దాని పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పై తనకు అపూర్వ నమ్మకం ఉందని.. తన నియోజకవర్గానికి కావాల్సినన్ని నిధులు సీఎం ఇస్తారని అన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డికి.. చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అవకాశం వచ్చిందని అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను చురుగ్గా ఎదుర్కొంటు.. రాజకీయాలను టీ20 ఆడుతున్నారని కొనియాడారు. అలాగే నిన్న జరిగిన అసెంబ్లీలో కూడా సీఎం రేవంత్ ప్రతిపక్షాలను కబడ్డీ ఆడారని, ఒక్కొక్కరిని చెడుగుడు ఆడుకున్నాడని సీఎం రేవంత్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే భారీగా ఎండ కొడుతున్నప్పటికి.. పెద్ద మొత్తంలో సభకు వచ్చిన ప్రజలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

రేవంత్‌ను దించే దాకా.. కేసీఆర్‌ను సీఎం చేసే దాకా..

పోటీ పడి పని చేస్తాం : హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. మా మధ్య ఎలాంటి కుమ్ములాటలు లేవు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ప్రతిపక్ష పదవి కోసం నేను కేటీఆర్ కొట్లాడుతున్నామట. మేం ఉద్యమకారులం. కేసీఆర్ ఆదేశాలతోని మంత్రి పదవికి రాజీనామా చేశాను. రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాను. కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే క్రమశిక్షణ గల కార్యకర్తలం మేమిద్దరం. నీకు అలవాటు.. కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక్కొక్కరిని తొక్కుకుంటూ, సీనియర్ల మీద సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి.. రూ. 50 కోట్లకు పదవి కొనుక్కున్నవ్. ఈ విషయం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పిందే అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అడ్డదారిన, దొడ్డిదారిన పదవులను కొనుక్కోవడం నీకు అలవాటు రేవంత్ రెడ్డి. మాకు అలవాటు లేదు. మేమిద్దరం పోటీ పడుతాం.. శనిలా ఈ రాష్ట్రానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతాం. పదవుల కోసం పోటీ పడం. ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసం, న్యాయం చేయడం కోసం, నీవు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేదానికి పోటీ పడుతాం. నీ ముక్కు పిండి మహాలక్ష్మి పథకం క

ప్రహరీ గోడ లేని ప్రభుత్వ బాలుర పాఠశాల 17 నుంచి పదవ తరగతి పరీక్షలు

ఇలాగైతే పరీక్షలు నిర్వహించేది ఎలా అంటున్న ప్రధానోపాధ్యాయులు

నార్పల మండల (జనం రిపోర్టర్) : కేంద్రంలో వెలసిన ప్రభుత్వ బాలుర పాఠశాల యందు దాదాపుగా 547 మంది విద్యార్థులు కలరు. అంతమంది విద్యార్థులను కట్టడి చేయాలంటే ప్రహరీ గోడ ఎంతగానో అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రహరీ గోడ లేక విద్యార్థులు తరగతులకు దుమ్మా కొట్టి బయట ప్రాంతాల్లో ఎక్కువగా తిరుగుతుండడం గమనార్హం. సదరు పాఠశాల

ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా ప్రహరీ గోడ లేకపోతే విద్యార్థులను తరగతి గదుల యందు ఉంచడం చాలా కష్టతరం అవుతుందని తెలిపారు. ఇదే విషయముపై నెల క్రిందట జూనియర్ కళాశాలకు వచ్చిన జిల్లా కలెక్టర్ కి ప్రహరీ గోడ లేదని, సత్వరమే ప్రహరీ గోడను నిర్మింపచేయాలని వినతి పత్రం అందజేశామని, అలాగే నియోజకవర్గ ప్రజాప్రతినిధికి ప్రహరీ గోడ నిర్మింపచేయాలని వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కానీ తమ పాఠశాలకు ఏ ప్రజా ప్రతినిధి కానీ, సంబంధిత అధికారులు గానీ ప్రహరి గోడలు నిర్మింప చేయడానికి ముందుకు రాలేదన్నారు. ప్రహరీ గోడ లేకపోతే ఈనెల 17వ తారీకు నుంచి పదవ తరగతి ఫైనల్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మాస్ కాపీయింగ్ జరగకుండా చేయాలంటేనే తమను చాలా కలవర పెడుతుందని తెలిపారు. కనీసం వచ్చే విద్యా సంపత్సరముకైనా ప్రహరీ గోడను నిర్మింపచేయాలని అలాగే పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని నియోజకవర్గ ప్రజాప్రతినిధిని మరియు సంబంధిత అధికారులను పాఠశాల సిబ్బంది కోరారు.ఆగిపోయిన తరగతి గదుల నిర్మాణం ఇంకెప్పుడు జరుగుతుందో?, గత ప్రభుత్వం చేపట్టిన తరగతి గదుల నిర్మాణం దాదాపుగా పూర్తి అయ్యే సమయంలో ఆగిపోవడం గమనార్హం. నాణ్యమైన విద్యను అందించడంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో పాటు తరగతి గదుల నిర్మాణం ఎంతో అవసరం. కానీ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం చివరికి పాఠశాలలు కూడా బలవుతున్నాయనేది ఆగిపోయి ఉన్న తరగతి గదుల నిర్మాణమే ప్రధాన సాక్ష్యమని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాలు విడనాడి చివరి దశలో ఉన్న తరగతుల తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తీ చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి.

పొన్నూరు (జనం రిపోర్టర్) : శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడని కొని ఆడారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆయన చేసిన పోరాట పట్టిన చిరస్మరణీయమని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకి తమ ఊదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ కుమార్ ,పట్టణ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోట రవిశంకర్ ,పొన్నూరు మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బొలిశెట్టి ,మండల కోశాధికారి ఆలపాటి సాంబశివరావు ,పొన్నూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు జీవీఎంఎస్ గుప్తా, తాడికొండ సుధీర్, తవ్వా విజయ్, లింగమమోహన్ కృష్ణ, అమరజీవి పొట్టి శ్రీరాములు గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు లింగమల పద్మజ ,పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కొమ్మూరి భీమేశ్వరరావు ,కోశాధికారి తాటిచెట్టు ఉమామహేశ్వరరావు ,వాసవి క్లబ్ అనిత అమరజీవి పొట్టి శ్రీరాములు మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కూలెందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం..

పొన్నూరు (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 23వ వార్డు అంబేద్కర్ కాలనీ ప్రాథమిక వైద్యశాల దగ్గర విద్యుత్ స్తంభం ప్రమాద భరితంగా మారి కూలేందుకు సిద్ధంగా ఉంది. 20 ఏళ్ల కిందట నిర్మించిన విద్యుత్ స్తంభం నేడు కూలేందుకు సిద్ధంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు .విద్యుత్ స్తంభం ఒంగిపోయి వాహనాలకు తీగలు అడ్డంగిగా మారి ప్రమాద భరితంగా ఉన్నాయని తెలిపారు .విద్యుత్ శాఖ అధికారులకు చెప్పిన ఫలితం లేనిది స్థానికుల బహిరంగంగా ఆరోపించారు .ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభం తొలగించి మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

తాగునీరు పైపు లైను లీకు..కలుషితమవుతున్న నీరు.

కున్నూరు (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని 23వ వార్డు అంబేద్కర్ కాలనీ ప్రాథమిక అర్బన్ హెల్త్ సెంటర్ రోడ్డులో మున్సిపల్ త్రాగునీరు ప్రధాని పైపులైను గత నెల రోజుల నుండి లీకై త్రాగునీరు వృధాగా పోతుంది. దీంతో ఆ ప్రాంతం బురదమయంగా మారి నీరు కలుషితమై పైపులైన్లో నుంచి గృహాల్లోకి వస్తుందని త్రాగునీరు రంగు మారి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. నెల రోజుల క్రితం పైపులైను నీకై నీరు పోతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. వార్డు అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని తెలిపారు. మున్సిపల్ ఉన్నతాధికారులు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

గోమాంస అక్రమ విక్రయ, రవాణాని అడ్డుకున్న బీజేపీ నాయకులు

కుక్కునూరు (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రం లోని భూర్గంపాడు మండలం నుండి ఆంధ్రా లోని కుక్కునూరు మండలంలోని కొన్ని గ్రామాలకు అక్రమంగా వాహనంలో తరలిస్తున్న గో మాంసాన్ని కుక్కునూరు మండల బీజేపీ నాయకులకు పక్కా సమాచారం అందడంతో ఆ వాహనాన్ని అడ్డుకున్నారు, వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం 5:30 సమయం లో గోరక్షక నాయకులు గో మాంసం విక్రయించే స్థలానికి చేరుకొని మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని అతని వెహికిల్ ని పట్టుకొని స్థానిక పోలీసు స్టేషన్ కు తూము,వెంకటేశ్వరరావు చరవాణి నుండి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు,తరువాత ఆ మాంసాన్ని అదే వ్యక్తి చేత పడ వేయించడం జరిగిందన్నారు,కానీ ఆ వ్యక్తి పోలీస్ కి సమాచారం ఇస్తుండగానే ఆ వాహనం తో పరారి అయ్యాడని, బీజేపీ నాయకులు వెంబడించినా ఫలితం లేకుండా పోయిందని బీజేపీ నాయకులు తెలిపారు,గతం లో కూడా ఇదే వ్యక్తిని పట్టుకొని హెచ్చరించడం జరిగిందని,అయినప్పటికీ కూడా అతని లో ఎలాంటి మార్పు రాలేదన్నారు,కుక్కునూరు మండల గోరక్షక అధ్యక్షులు తూము, వేంకటేశ్వర రావు మాట్లాడుతూ శుక్రవారం, ఆదివారాలలో కుక్కునూరు మండలం లో విచ్చలవిడిగా గోమాంసాన్ని విక్రయిస్తున్నారని ఆరోపించారు అదేవిదంగా సరిహద్దు చెక్ పోస్టు లలో ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని మరియు గోరక్షణ కొరకు అనేకచట్టాలు ఉన్నా, చట్ట వ్యతిరేకంగా గోవులను గో సంతతి ని విదేశాలకు అక్రమంగా తరలించే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అక్రమ రవాణా నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంటనే,రాష్ట్ర ప్రభుత్వం గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు అవసరమైతే పోలీసు లకు గోరక్షక కార్యకర్తలు కూడా సహకరిస్తారని పేరొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు కుంజా, వెంకట నరసయ్య దొర, దుద్దుకూరి కృష్ణార్జున రావు, గుత్తా,లక్ష్మణ రావు, వేముల శేషగిరి, గంటా వీరపుల్లారవు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమం

పెదకాకాని (జనం రిపోర్టర్) : శాఖా గ్రంథాలయం- పెదకాకాని గ్రంథాలయాధికారి వేముల. విజయకుమార్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమంలి ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ నాగరాజు వచ్చియున్నారు.పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది.డాక్టర్ మాట్లాడుతూ లిపొట్టి శ్రీరాములు 1901 మార్చి 16వ తేదీన నెల్లూరు జిల్లాలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవియైన మహా పురుషుడు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రల ఏర్పాటుకు కారణభూతుడైనాడు.మహాత్మాగాంధీ బోధించిన సత్యము హింస హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంత కృషి చేసిన మహానీయుడు. స్వాతంత్ర ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారు.1930లో ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించాడు. 1941-1942 సంవత్సరంలో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడు. 1946 నవంబర్ 25న అన్ని దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కల్పించాలని ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. 1952 సెప్టెంబర్ 15న 58 రోజుల అకుంఠిత దీక్ష తర్వాత 1952 డిసెంబర్ 15వ తేదీన పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ వారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలని దహనం చేసిన అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామగుండం: (జనం రిపోర్టర్) : రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండు హనుమాన్ రెడ్డి అధ్యక్షతన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ వారిపై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ శాసనసభ వ్యవహారాల రూల్స్ పాటించకుండా దళితులు అయిన స్పీకర్ ని అఘోరపరిచే విధంగా మాట్లాడినందుకు కేటీర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, జిల్లా ప్రధాన పూదరి సత్తయ్య గౌడ్, కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ గుంట బాపు, గుంట లక్ష్మణ్, గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఎదులాపురం వెంకటేష్, బుజ్జి బాబు,గజ్జల నాగరాజు, సూరి నాయక్,కాంపెల్లి సంతు, గుమ్మల శ్రీకాంత్, ఎండి జలీల్, ఉప్పులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పజ్జూరు వారి పంచల వేడుకలలో శాసనసభ్యులు కృష్ణప్రసాదు.

ఎన్టీఆర్ జిల్లా,:పజ్జూరు వారి పంచల వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. మండల కేంద్రమైన జి కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు శ్రీనివాసరావు మనుమళ్ల పంచెల వేడుకలను ఆదివారం జి.కొండూరులో ఘనంగా జరుపుకున్నారు. పజ్జూర వెంకట శివప్రసాద్. యామిని దంపతుల కుమారులు చిఎఎ భాను వెంకట మణి సాయి అషిష్, చిఎఎ షణ్ముఖ శ్రీ అభినవ్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు చిన్నారులను ఆశీర్వదించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ తక్కువ ఉన్న ఉప్పుని వినియోగించరాదు

చోడవరం :అయోడిన్ తక్కువ ఉన్న ఉప్పుని ఉపయోగించవద్దని అందువలన గాయిటర్ వంటి వ్యాధి వచ్చే అవకాశం ఉందని గవరవరం వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ డాక్టర్ హెచ్దిదీపిక చెప్పారు.నేషనల్ ఐయోడిన్ డిఫిసెన్సి డిజార్డర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చోడవరం మండలం గవరవరం ప్రైమరీ హెల్త్ కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు తనిఖీలు ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ అయోడిన్ తక్కువ ఉన్న ఉప్పుని వాడటం వలన గాయిటర్ వ్యాధి వచ్చే అవకాశం జరుగుతుందిని చెప్పారు.గోవాడ,అంబేరుపురం, స్కూల్ లో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి చదువుతున్న, 45 మగపిల్లలు,45 ఆడ పిల్లలు మెత్తం 90 మంది పిల్లలకు, తనికి చేసి. అయోడిన్, యూరిన్, శాంపిల్స్ సేకరించి అనకాపల్లి జిల్లా ఆఫీస్ కి పంపించారు.ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ.శ్యామలాదేవి, సూపర్వైజర్స్ మామిడి రామకృష్ణ, పద్మ, ఎమ్.ఎల్.హెచ్.పి.లు. వరలక్ష్మి, పావని.ఎ.ఎన్.ఎమ్,లు, భువన, పద్మ, ఆశా కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరలా నిలిచిపోయిన గోవాడ ఫ్యాక్టరీ క్రషింగ్ రేపటి వరకు చెరుకు తేవద్దని యజమాన్యం విజ్ఞప్తి

చోడవరం :గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు గానుగట మరల నిలిచిపోయింది. ఈనెల 16వ తేదీ రాత్రి మూడు గంటల ప్రాంతంలో ఫ్యాన్ ఫ్లోర్లో సాంకేతిక లోపం కారణంగా క్రషింగ్ నిలుపు చేశారు. ఎదురైన లోపాన్ని సరిదిద్దడానికి మ్యానుఫ్యాక్చరింగ్ విభాగం వారు కృషి చేస్తున్నారు. 24 గంటలు సమయం పట్టవచ్చునే యజమాన్యం భావిస్తుంది. కాబట్టి రైతు సోదరులు సహకరించి చెరకును బండ్లు టీల్లర్లతో సోమవారం వరకు తోలుకు రావద్దని యజమాన్యం విజ్ఞప్తి చేసింది.

30 పడకల ఆసుపత్రి పేరు ఘనం.. సేవలు శూన్యం

ఇద్దరే సిబ్బంది... పేషెంట్లకు ఇబ్బంది డంపింగ్ యార్డును తలపిస్తున్న ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండు రోడ్లు మెరుస్తున్నాయి..

డ్రైనేజీ వ్యవస్థ లేక అవస్థలెదురవుతున్నాయి

బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

ఆత్మకూర్/వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) : ఆత్మకూరు ఒకప్పుడు నియోజకవర్గంగా వెలిగిన గొప్ప చరిత్ర ప్రాంతమని, ఇప్పుడు సమస్యలు తాండవిస్తుండటంతో అవస్థలు పడని పట్టణవాసులు లేరంటే అతిశయోక్తి లేదు అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు

పట్టణంలో ఆయన ప్రజా సమస్యలపై నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని 4వ రోజు ఆత్మకూరు మున్సిపాలిటీలో నిర్వహించారు. రాచాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండును పరిశీలించి, గాంధీ చౌక్ మీదుగా మార్కెట్ యార్డు వరకు నడక సాగించారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రి తీరు పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని, 30 పడకల ఆసుపత్రికి కేవలం నలుగురు మాత్రమే డాక్టర్లు ఉండటం శోచనీయమని, ఆదివారం ఇద్దరు సిబ్బంది మాత్రమే డ్యూటీలు చేస్తున్నారని, అది కూడా వారు వనపర్తి నుంచి డిప్యూటేషనుపై ఇక్కడికి వచ్చారని అన్నారు.ఇక రోగులు ఆసుపత్రికి వెళ్లాలంటే జంకుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మొదట్లో ఆత్మకూరు నియోజకవర్గంగా ఉన్నది కనుక 30 పడకల ఆసుపత్రిని 50 పడకలకు పెంచి సరిపడా సిబ్బందిని ఇచ్చి పేషంట్లు వనపర్తి, హైదరాబాదు ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని కోరారు. ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండు చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోందని, బస్టాండుకు వచ్చిన ప్రయాణికులు ముక్కు మూసుకోవాల్సి వస్తుందని రాచాల ఫైర్ అయ్యారు.ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల వసతులపై ఎందుకు శ్రద్ధ చూపలేకపోతున్నారని, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం కూడా కొట్టొచ్చినట్లు కన్పిస్తోందన్నారు. ఈ విషయమై బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున మున్సిపల్ కమిషనరుకు కంప్లైంట్ చేశామని, సోమవారం చెత్తను మొత్తం క్లీన్ చేయిస్తామని చెప్పారని, అది కనుక క్లీన్ కాకపోతే మంగళవారం ఇక్కడ వచ్చి క్లీనింగ్ చేసే వరకు కూర్చుంటానని హెచ్చరించారు.అదేవిధంగా ఆత్మకూరు మున్సిపాలిటీలో బంగారం లెక్క రోడ్లు వేసి మురుగు వెళ్లేందుకు డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టలేదని, ఇళ్ల నుంచి వచ్చే మురుగు వెళ్లేందుకు దారే లేదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీల్లో అభివృద్ధి కుంటుపడిందని, దారి వెంట ఎవరినీ పలకరించినా డ్రైనేజీ వ్యవస్థ లేదు.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని పట్టణవాసులు కోరగా... సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.అలాగే ప్రధాన చౌరస్తాలో రైతులను కలువగా వారు ఒక్కటే అడిగారు. పంటలైతే వేసుకున్నాం కాని వారానికి ఒక్కసారే నీళ్లు వదులుతున్నారు. దీంతో మా పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఆత్మకూరుకు కొద్ది దూరంలోనే జూరాల ప్రాజెక్టు ఉంది. అయినా కూడా రైతులు నీళ్లు వస్తలేవని చెబుతుండటం చూస్తే ఎంత దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందో చెప్పవచ్చు అని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకుని, వాళ్లకు సాగు నీరు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రూ.2 కోట్లతో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అసంపూర్తిగా ఉందని, వెంటనే దీని నిర్మాణ పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆత్మకూరు మున్సిపాలిటీగా మార్చేందుకు చుట్టుపక్కలున్న కొన్ని గ్రామాలను ఇందులో కలిపారని, దీంతో ఉపాది అవకాశాలను కోల్పోయామని మార్నింగ్ వాక్ లో తనతో పాటు నడిచిన మహిళలు తన దృష్టికి ఈ విషయం తీసుకొచ్చారని చెప్పారు.రేషన్ కార్డులు, పింఛన్లు తదితర ప్రభుత్వ రాయితీలు అన్నీ వచ్చేలా పాలకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆత్మకూరులో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన ఉన్నది కనుక ఆయన ఇక్కడి హాస్పిటల్, ఆర్టీసీ బస్టాండును ఒకసారి సందర్శించి తీవ్రంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సైతం పట్టించుకొని 30 పడకల ఆసుపత్రి, బస్టాండు, డ్రైనేజీ వ్యవస్థ, డంపింగ్ యార్డు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడు తెలుగు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, ఆర్టీఐ ఉపాధ్యక్షుడు రాఘవేందర్,గిరిధర్ గౌడ్, అంజి, రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నిలువు రాళ్ల కట్టడం అద్భుతం మంత్రి జూపల్లి

వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : కృష్ణ మండలం ముదుమల్ గ్రామంలో అతి పురాతన నిలువు రాళ్ళ ప్రాంతాన్ని టూరిజం శాఖ మంత్రి జూపల్లి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి పరిశీలించారు సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక కేంద్రాల అభివృద్ధి లో భాగంగా నేడు మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలం ముదుమాల్ గ్రామ శివారులో,నదీ పరీవాహక ప్రాంతంలో అత్యంత ప్రాచుర్యం పొందిన బృహత్ శిలాయుగ నిలువు రాళ్ళ కట్టడముల ప్రాంతాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావు గారు, మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి.అనంతరం డెక్కన్ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిదులు వేద కుమార్ మరియు సభ్యులు నిలువు రాళ్ళ కట్టదముల వివరాలను, విశిష్ఠతను మంత్రి వర్యులకు, ఎమ్మెల్యే లకు జిల్లా కలెక్టర్ గౌరవ ఎస్పీ కి వివరించారు.ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రదేశాల గుర్తింపు సౌంస్థ యునెస్కో జాబితాల్లో నిలువు రాళ్ళ కట్టడము స్థానం పొందింది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ 3000 వేళ సంవత్సరాల కిందట నిర్మితమైన ఇంతటి చారిత్రాత్మక ప్రదేశం మా మక్తల్ నియోజకవర్గంలో ఉండటం మా అదృష్టమని ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని అందుకు గాను సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేయాలని మంత్రి కి విన్నవించారు.తరువాత మంత్రి మాట్లాడుతూ ఇలాటి చారిత్రాత్మక కట్టడం మన తెలంగాణలో ఉండటం ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని,సరైన రోడ్డు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సిపిఎం సమరభేరి .

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది (జనం రిపోర్టర్) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో1వ వార్డులో ప్రజా సమస్యలపై సిపిఎం నాయకులు ఆదివారం సర్వే చేపట్టారు .సర్వే సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జి ఎస్ గోపి మండల నాయకులు బి వెంకటేష్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా నాగుల బావి లో మురుగునీరు చేరి అక్కడే ఉంటున్నాయి వాటిని బయటికి పంపించే మార్గం చేయాలని అదే విధంగా మజీద్ వెనకాల ఉన్న గుంతలో వాటర్ జామ్ అయ్యాయి. వీటివల్ల దోమల బెడద ఉంటుంది ప్రజల ఆరోగ్య దృష్టిని పెట్టుకొని వెంటనే వీటికి పరిష్కారం చేయాలని షాదిఖాన దగ్గర కరెంటు ట్రాన్స్ఫారం పెట్టడం జరిగింది దానికి భద్రతగా కంచ వేయాలని అక్కడ పిల్లలు వెళ్లి కరెంటు తీగలను ముట్టుకునే అవకాశం ఉంటుంది కనుక వెంటనే ఏ ఈ స్పందించి వద్రత ఏర్పాటు చేయాలని కోరారు మరియు రాజావలి దర్గా పార్క్ లో పిల్లలు ఆడుకునే సామాగ్రిని ఏర్పాటు చేయాలని. సిసి రోడ్డు అసంపూర్తిగా ఉన్న కాసిం ఇంటి దగ్గర నుండి శివాజీ నగర్ సెంటర్ వరకు రోడ్డు వెయ్యాలని పెండింగ్లో ఉన్న డ్రైనేజీని నిర్మించాలని డిమాండ్ చేశారు వేసవికాలం దుస్తులు పెట్టుకొని త్రాగునీరు ఇద్దరూ లేకున్నా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు విష్ణు శాఖ కార్యదర్శి చంటి పార్టీ నాయకులు మల్లేష్ శ్రీను అంజి నరేందర్ రాజిక్ బుచ్చన్న విష్ణు జిలాని ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి మంచినీటి సౌకర్యము కల్పించాలి

పీజేపీ క్యాంప్ నుంచి నందిమళ్ళ మీదుగా చంద్రగట్టు స్టేజి వరకు బి. టి రోడ్ నిర్మించాలిసిపిఎం నాయకుల డిమాండ్

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా అమరచింత మండల్ నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా సమస్యల పై ఆదివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఆర్ ఎన్ రమేష్ కురుమూర్తి, %ా%.అజయ్,%ణ%. పాండు, కె.రాఘవ మాట్లాడుతూ నందిమళ్ళ గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నందిమల్ల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 750 మంజూరు చేసినప్పటికీ నేటికీ ఏ ఒక్కరికి కూడా ప్రొసీడింగ్ ఇచ్చి నిర్మాణం చేసుకోమని చెప్పినటువంటి పరిస్థితి లేదని, అదే విధంగా పక్కనే జూరాల ప్రాజెక్టు ఉన్న తాగడానికి మంచి నీళ్లు రావడంలేదని ఊరంతా దుర్భర పరిస్థితి కనబడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నేటికీ అమలు పరచలేదని అన్నార అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని రేషన్ కార్డులు ఇవ్వాలని పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు రవి, కుర్మన్న, ఆంజనేయులు, నారాయణ, ముకుందా, మైబు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు నిర్మించాలి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి

వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లాలోని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లను నిర్మిస్తున్నారని, డ్రైనేజీలు కట్టడం లేదని, సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలను నిర్మించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. ఆదివారం పానగల్ మండలం కేతే పల్లి లో డ్రైనేజీలు లేక రోడ్ల పై ప్రవహిస్తున్న మురుగు నీటిని పరిశీలించి మాట్లాడారు. సిసి రోడ్డు మాత్రమే నిర్మించి వాటికి రెండు వైపులా డ్రైనేజీలు కట్టకపోవడంతో మురుగు నీరు ఇండ్లలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నారన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీలు లేకపోతే నీళ్లు ఇండ్లలోకి వస్తాయని ఆందోళన చెందుతున్నారన్నారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తే వృద్ధులు, పిల్లలు జారిపడే ప్రమాదం ఉందని చెబుతున్నారన్నారు. ఉపాధి హామీ కింద కొత్త సిసి రోడ్లతో పాటు వాటికి డ్రైనేజీలు నిర్మించాలని, గతంలో డ్రైనేజీలు లేని రోడ్లకు డ్రైనేజీలను ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించాలని కోరారు. సిపిఐ నేతలు పెద్ద హనుమంతు, రామదాసు, రామాంజనేయులు, కురుమయ్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం..... పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

పెదకాకాని (జనం రిపోర్టర్) : పెదకాకాని పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి మండల విద్యాశాఖ అధికారి నారాయణ పెదకాకాని మండల పరిధిలో పది పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన వివరాలు వెల్లడించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో పెదకాకాని. నంబూరు .కొప్పురావూరు. వెనిగండ్ల. ఉప్పలపాడు. ఈ ఐదు సెంటర్ల నందు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు మండల వ్యాప్తంగా 849 మంది విద్యార్థులు హాజరుకానున్నారని వారిలో గవర్నమెంట్ పాఠశాల నుండి 560 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి 289 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు 10 పరీక్షలు రాయటానికి హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు పది పరీక్షలు జరుగుతున్న సమయంలో మొబైల్ ఫోన్లో అనుమతి లేదని పరీక్షలు గం.9:00 ని ప్రారంభమై గం.12:45 నుంచి ముగుస్తాయని విద్యార్థులు పరీక్ష సమయానికి సంబంధిత పరీక్ష కేంద్రాల వద్దకు ముందుగానే చేరుకోవాలని సూచించారు పది పరీక్షలు నేపథ్యంలో ఎవరైనా మాస్ కాపీ పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా మాస్ కాపీ. కాఫీ యింగ్ ను ప్రోత్సహిస్తే జైలు శిక్ష విధింపబడుతుందని అన్నారు ఏ శాఖ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులు అందరూ ప్రశాంతంగా పరీక్ష రాసి మంచి మార్కులు సాధించుకోవాలని సూచించారు

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

మడకశిర (జనం రిపోర్టర్) : మండల పరిధిలోని ఆమిదాలగొంది శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు ,బ్రెడ్లు పంపిణీ చేశారు అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ తనయుడు జయరాజు మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్రం కావాలని నిరాహారదీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు వైఎస్ఆర్సీపీ నాయకులు మున్సిపల్ చైర్పర్సన్ తనయుడు జయరాజు, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కృష్ణ మూర్తి , సైఫ్ఉల్లా, కౌన్సిలర్లు ఆన్సర్ ఖాన,శ్రీనివాసులు (శీన) పాల్గొన్నారు

: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు 124 వ జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంనిర్దేశించుకున్న లక్ష్య సాధనకు అహర్నిశలు కృషి చేయాలి అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

బాపట్ల జిల్లా:- (జనం రిపోర్టర్) : పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి అడిషనల్ ఎస్పి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని,

పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాది అని వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస కు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి తమిళనాడు రాష్ట్రంలో వున్న తెలుగు వారు పడుతున్న కష్టాలకు చలించి, ఆంధ్రులు పడే ఇబ్బందులకు పరిష్కారం భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములుమరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అహర్నిశలు పట్టు విడవకుండా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు ఎస్.బి సి.ఐ నారాయణ, ఆర్ఎస్ఐ సుధాకర్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

రేపల్లె, (జనం రిపోర్టర్) : పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు రేపల్లె ఎంఈఓ రత్న శేఖర్ తెలియజేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఏడు సెంటర్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు 14 25 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. పట్టణంలో మున్సిపల్ హై స్కూల్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, త్రిబుల్ ఎస్ హై స్కూల్, జూన్స్ హై స్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ రూరల్ మండలంలో పేటేరు ఉన్నత పాఠశాల. నల్లూరు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ తెలియజేశారు తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 15 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయని తెలియజేశారు విద్యార్థులు 9 గంటల లోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు

రేపల్లె, (జనం రిపోర్టర్) : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, "ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర" ఉద్యమ పితామహుడు, ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీ"పొట్టి.శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ రేపల్లె పట్టణ కార్యాలయంలో ఘనంగావేడుకలు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో ఆ మహానుభావుడు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.కానీ ప్రస్తుత పరిస్థితులలో ఆయన త్యాగం వృధా అయిపోతోందా అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భవిష్యత్లో అన్ని రంగాలలో కూడా మకుటాయమానంగా వెలుగొందాలని వేనోళ్ల కొనియాడారు.ఈ కార్యక్రమంలో భా!!జ!!పా!! రేపల్లె పట్టణ అధ్యక్షులు వాకా.శివరామ ప్రసాద్,సురేష్ బేతపూడి.వెంకటేశ్వరరావు ,పిన్ని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు...

పొట్టి శ్రీరాములకు ఘనంగా నివాళులర్పించిన ఆర్యవైశ్యులు

రేపల్లె, (జనం రిపోర్టర్) : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరం నిరాహార దీక్ష చేసి వస్తువులు బాసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ టికేవి గుప్తా అన్నారు. ఆదివారం పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి, ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష సాధించిన వారి త్యాగం వృధాగా పోతుందని అనుమానం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర్ బాబు మద్ది నారాయణమూర్తి మద్ది పద్మజ వై రాజేష్ ఆర్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రేపల్లె (జనం రిపోర్టర్) : వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండటంతో గ్రామీణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు. ఆదివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కరించేందుకు మండలంలో ఉన్న చెరువులన్నీ నీటితో నింపుకోవాలని తెలియజేశారు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు.. గతంలో ఎజెండాలో చెప్పిన విధంగా చేతి పంపులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించడంతో ఈ విషయమై పరిశీలన చేస్తామని ఎంఈఓ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమాల సుశీల. ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూ లక్ష్మి వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

పది పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ శోభా చంద్



రేపల్లె (జనం రిపోర్టర్) : మండలంలో పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఈఓ ఆర్ శోభాచంద్ ఆదివారం తెలిపారు. సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు నిజాంపట్నం, అడవులదీవి, ముత్తవల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు నిజాంపట్నం బీసీ గురుకుల రెసిడెన్స్ పాఠశాలలో మొత్తం 677మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలునట్లు చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి ఆ సౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పరీక్ష కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షలు సోమవారం ఉదయం గం"9-30 ని"ప్రారంభం అవుతాయని మధ్యాహ్నం గం 12-45 ని ముగుస్తాయని తెలిపారు. కావున విద్యార్థులు తమ పరీక్ష కేంద్రాలకు 9 గం" ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలకు పరీక్ష సమయంలో ఆర్టిసి అన్ని కేంద్రాల నుండి రవాణా సౌకర్యం అందిస్తుందని ఆయన చెప్పారు.

దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ వారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలని దహనం చేసిన అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండు హనుమాన్ రెడ్డి అధ్యక్షతన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ వారిపై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ శాసనసభ వ్యవహారాల రూల్స్ పాటించకుండా దళితులు అయిన స్పీకర్ ని అఘోరపరిచే విధంగా మాట్లాడినందుకు కేటీర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, జిల్లా ప్రధాన పూదరి సత్తయ్య గౌడ్, కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్,మాజీ ఎంపిటిసి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ గుంట బాపు, గుంట లక్ష్మణ్, గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఎదులాపురం వెంకటేష్, బుజ్జి బాబు,గజ్జల నాగరాజు, సూరి నాయక్,కాంపెల్లి సంతు, గుమ్మల శ్రీకాంత్, ఎండి జలీల్, ఉప్పులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

మొగల్తూరు మార్చి 16 జనం రిపోర్టర్ : అమరజివి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద , పంచాయతీ కార్యాలయ ఆవరణ, స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సంఘ సభ్యులు ఎస్ ఎం ఆర్ నాగేశ్వరరావు, అనంతపల్లి సాయిరాం, రాజేష్, అనిల్, మానేపల్లి సుబ్బారావు, చిన్న సీమకుర్తి సతీష్, కారుమూరి చిన్న బాబు ,రవి, పువ్వాడ రాజా, శ్రీను, పూసరపు గణేష్ తదితరులు ఉన్నారు.

: పెగడపల్లి మండల కేంద్రంలో డి ఎచ్ పి ఎస్ జగిత్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం

డి ఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్

పెగడపల్లి(జనం రిపోర్టర్) : ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశానికి డిఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మణుగూరు హనుమంత్ అధ్యక్షత వహించాడు అనంతరం ముఖ్యఅతిథిగా డి ఎచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సబ్ ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి పనులకే కాకుండా స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాలకు అందించి దళితుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళితులకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం దళిత బందును దళితులకు పది లక్షలు ఇస్తే రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ దళితులకు అంబేద్కర్ అభయస్తం కింద 12 లక్షలు ఇస్తామని ఇంతవరకు దాని గురించే మాట్లాడడం లేదని ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకుని అంబేద్కర్ అభయసం కింద 12 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైనటువంటి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇవ్వాలని కోరారు ఎస్సీ సంక్షేమానికి కేటాయింపులు గణనీయంగా తగ్గింపు ఖర్చులలో కోతలు విధించడం ద్వారా వివక్షత కొనసాగుతుందని మోడీ ప్రభుత్వమే స్వయంగా తోడుగా నిలిచిందని అన్నారు 2025, 26 సంవత్సరం మధ్య ఆర్థిక సంవత్సరాల్లో జనాభా దామాషా ఆధారంగా జరిగిన మొత్తం కేటాయింపుల్లో 20 శాతం జనాభా గలిగిన దళితులకు 16% కేటాయింపులు జరిగాయని ఎస్సీ వర్గాలకు న్యాయంగా చెల్లించాల్సిన 7.51 లక్షల కోట్ల రూపాయలను నిలిపివేయడంతో సమానం దీనితోపాటు 2017,18 లో ఎస్సీ సప్లై ను రద్దు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి ఇంటిగ్రాటెడ్ యంత్రాంగాన్ని ధ్వంసం చేసింది ఈ మార్పుల ఫలితంగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టిన ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయింపుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి అని అన్నారు ఇప్పటికైనా జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్మణ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిఎచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంత్, జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి మంథని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, గంగ నరసయ్య, మంతెన స్వామి,సుంకే ప్రకాష్, ఆత్మకూరు రాజేష్,బొమ్మల స్వామి, కుంటాల లచ్చయ్య, కొత్తూరు నరసయ్య,మల్లారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

పెదకాకాని మండలంలోపలు రోడ్లకు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసిన పెమ్మసాని చంద్రశేఖర్- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పెదకాకాని (జనం రిపోర్టర్) :కేంద్ర మంత్రివర్యులు గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరియు పొన్నూరు నియోజవర్గ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమారు పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రణం మార్కెండేయ బాబు ఆధ్వర్యంలో పెదకాకాని మండలంలోని పెదకాకాని, తక్కెళ్ళపాడు, కొప్పురావూరు గ్రామాలలో,%వీ+చీ-=జు+హా% పథకం క్రింద మొత్తం 95 లక్షల నిధులతో తక్కెళ్ళపాడు గ్రామం పంచాయతీ 43 లక్షలు నిధులు, %వీ+హ్%% పథకం క్రింద 4 కోట్ల 71 లక్షలు నిధులు రూపాయలు లతో పలు రోడ్లు, కల్వర్టు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కోటి నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఇలాంటి రోడ్లు, కల్వర్టు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయలేకపోయారని చెప్పినారు. మహా కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనలో ఉందని, ఈ రాష్ట్రానికి అనుభవం కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండటము దూరదృష్టతో పరిపాలన చేస్తూ కేంద్రం నుంచి అనేక నిధులను తీసుకొచ్చి రాష్ట్ర ప్రగతి పథంలోకి దూసుకెళ్లే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల్లో పించన్ల పెంచడం, ఫ్రీ సిలిండర్లు ఇవ్వటం, మే నెలలో తల్లికి వందనం ఇవ్వటం, మహిళలకు జిల్లాల్లో ఉచితంగా %=జ% బస్సుల్లో ప్రయాణం తిరిగే పథకం,అన్నదాతలకు %మీ=% రైతు భరోసా నిధులు పెంచటానికి నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించడం జరిగిందని అర్హులైన వారికి త్వరలోనే నిధులు కేటాయించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీల అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, భిమానులు,అధికారులు పాల్గొన్నారు.

తల రాతను మార్చేది చదువు ఒక్కటే.... గోదావరిఖని 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి....

విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్... ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం...

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 15. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో రామగుండం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరైనారు . ఈ సందర్భంగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.... తలరాతను మార్చేది చదువు ఒకటేనని, చదువును మించిన ఆయుధం వేరొకటి లేదని, నిత్యం పుస్తకాలను నెమరేసుకోవాలని, చెడు అలవాట్లను విడనాడి , క్రమశిక్షణగా మెదలాలని, ఆయన విద్యార్థులకు

తల రాతను మార్చేది చదువు ఒక్కటే
గోదావరిఖని 1-టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి..
విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్
ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో రామగుండం మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం హాజరైనారు . ఈ సందర్భంగా గోదావరిఖని 1- టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తలరాతను మార్చేది చదువు ఒకటేనని, చదువును మించిన ఆయుధం వేరొకటి లేదని, నిత్యం పుస్తకాలను నెమరేసుకోవాలని, చెడు అలవాట్లను విడనాడి , క్రమశిక్షణగా మెదలాలని, ఆయన విద్యార్థులకు సందేశామిచ్చారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని, పదవ తరగతి పరీక్షలు జీవితంలో పునాది లాంటిదని, పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు గట్టిగా ఉంటదని, అదేవిధంగా పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే , భవిష్యత్తులో మరెన్నో అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని అని ఆయన అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి , సహకరించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పరీక్ష కేంద్రాన్ని కేటాయించి సహకరించిన కాకతీయ జూనియర్ కళాశాల యాజమాన్యానికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, ధనాల ఉదయ్ , మిట్టపల్లి రిత్విక్,ఎల్కపల్లి వెంకటసాయి, సా..యి అనుప్, నల్ల అచ్చుతన్ తదితరులు పాల్గొన్నారు

టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

రాజవొమ్మంగి(జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాజవొమ్మంగి ఎంఇఓలు టి నూరారెడ్డి,సత్యనారాయణ దొర తెలియజేశారు.ఆదివారం ఎంఇఓ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండలంలో 4 సెంటర్లలో టెన్త్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జడ్డంగి సింగంపల్లి రాజవొమ్మంగిలో రెండు పరీక్షా కేంద్రాల్లో 461 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు వారు తెలియజేశారు విద్యార్థులు ఉదయం 9 గంటల లోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని వారు సూచించారు పరీక్షా సమయం ఉదయం 9.30 నుండి 12.30 నిమిషాలు వరకు అని పేర్కొన్నారు

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

నందలూరు, (జనం రిపోర్టర్) :మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ ఆరవ పల్లి శ్రీకృష్ణ గీతా మందిరం లో ఆదివారం నాడు నందలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త్యాగధనులు స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొదటగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా లయన్ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం మరియు తెలుగువారి కంటూ ఒక రాష్ట్రం ఉండాలని అప్పటివరకు మదరాశీలు అని పిలవబడుతున్న మనల్ని ప్రత్యేకంగా గుర్తింపు కావాలి అని పోరాడి ప్రాణ త్యాగం చేసి తెలుగు రాష్ట్రాన్ని సాధించిన అమరజీవికి తెలుగు వారందరూ ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంలో నాగిరెడ్డిపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు పెద్దలు గెలివి రత్నం శ్రేష్ఠి ని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆధ్యాత్మికంగా వారు చేస్తున్న సేవలను కొనియాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, నందలూరు ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ యంబులూరు నరసింహస్వామి, గెలివి మల్లికార్జున శెట్టి, మేడా వెంకట కుమార్ శెట్టి, ఉప్పు శెట్టి సుధీర్, మోదపోతుల రాము, జంగం శెట్టి హరికృష్ణ, గంధం గంగాధర్, గురు ప్రసాద్, గుండు సురేష్, సునీల్ రెడ్డి, గండికోట కృష్ణ కుమార్, సుదర్శన్ మరియు మేస్త్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం!!



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి చౌరస్తాలో టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి గార్ల పిలుపు మేరకు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని అవమానించిన జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. మళ్లీ ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించబోయేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ,కొలను జీవన్ రెడ్డి,రాజిరెడ్డి నవీన్,వీరబాబు,నారాయణరెడ్డి,బికెండ్ షా,మల్లికార్జున్,సురేందర్ యాదవ్,విష్ణు,శరత్,ఇతర మహేందర్,వేణుగోపాల్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ఆంజనేయ వర్మ,హర్యానాయక్,మురళి,వెంకటేష్ పటేల్,కమ్మెట జీతయ్య, మౌలీశ్వరరావ ,లక్ష్మణ్,ఆదిరెడ్డి,ప్రశాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్డంగిలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

రాజవొమ్మంగి, మార్చి 16 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో ఆదివారం వాణిజ్య విభాగం అధ్యక్షులు అధ్య రమేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు ఆధ్వర్యంలో జడ్డంగి పంచాయతీ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో మురళి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వూర వీర్రాజు,వూర సూర్య సుబ్రహ్మణ్యం,వూర పాపారావు,సింగిరెడ్డి రవి,వూర కామేశ్వరరావు,అంకబాబు,గోపి,దుర్గ తదితరులు పాల్గొన్నారు

అర్ధ రాత్రి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.....

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..... మంత్రి సుభాష్

రామచంద్రపురం,:రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సమయం 11:30 నిమిషాలు. హఠాత్తుగా వచ్చారు ఎవరో అనుకున్నాం కంగారుపడ్డాం ఆసుపత్రి తీరా చూస్తే ఆయనే మన కార్మిక మంత్రి సుభాష్. ఆసుపత్రి సిబ్బంది వెల్లడించిన అంతరంగం. సుభాష్ తాను నిద్రపోరు విధులను నిర్వహించే వారిని వారిని నిద్ర పోనివ్వరు. అదే మంత్రి సుభాష్ నైజం.ఆపదంటే రాత్రి లేదు.పగలు లేదు. పేదవాడికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ప్రత్యక్షమవుతారు. దేవున్ని కొందరు వెంకటేశ్వర స్వామిగాను, కొందరు శివుడు గాను, మరికొందరు ఏసుప్రభు, కొంతమంది అల్లా అంటూ తాము పూజించే దైవాన్ని సుభాష్‌లో చూసుకుంటూరు. దేవుడికి మొక్కుతేనే వరం ఇస్తాడు. కానీ సుభాష్ వరం ఇస్తే ఏదైనా చేస్తాడు. వరమిచ్చే దేవుడు మనకు కళ్ళ ముందు ప్రత్యక్షంగా కనబడుతున్నారనీ ఆయనే మంత్రి సుభాష్. శనివారం రాత్రి 11 గంటల 30 నిమిషాలకు రామచంద్రపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండానే ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సిబ్బంది పనితీరు ఏ విధంగా ఉన్నదో ప్రత్యక్షంగా చూశారు. ఒక ఆసుపత్రినే కాకుండా రాత్రి సమయంలో ఆర్టిసి బస్టాండ్ పరిస్థితి ఎలా ఉందో అని కూడా తనిఖీ చేస్తున్నారు. పగటిపూట అంతా ఖాళీ లేకుండా తమ పనులను నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రాత్రి సమయంలో కూడా ఈ విధంగా సేవ చేయడం నిజంగా మన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నారు. ఇలాంటి మంత్రి రామచంద్రపురం నియోజకవర్గానికి దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. భావితరాల వారు చెడు మార్గంలో పయనించకుండా సక్రమమైన మార్గంలో నడవాలంటే ఇలాంటి మంత్రి అవసరం అని దూరదృష్టి కలిగిన విజ్ఞులు కొనియాడుతున్నారు.

డీఎస్సీ పై వాగ్దానం నిలబెట్టుకోవాలి

చోడవరం :కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ నోటిఫికేషన్ పై ఇచ్చిన వాగ్దానం వెంటనే నిలబెట్టుకోవాలి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రమాణస్వీకారం రోజు మొట్టమొదటి సంతకం డీఎస్సీపై పెట్టి ఇప్పటికే 9 నెలలు పూర్తయింది వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వచ్చారు మొదట ఎమ్మెల్సీ ఎన్నికలని దాని రిజల్ట్ అని తర్వాత ఎస్సీ వర్గీకరణ అని చెబుతూ వచ్చారు ఇప్పుడు అవన్నీ పూర్తయ్యాయి 2018 నుండి లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో నిరుద్యోగులను మోసం చేసింది కూటమి ప్రభుత్వమైన సరే మాట నిలబెట్టుకోవాలని చెప్పిన విధంగా మార్చిలో నోటిఫికేషన్ ఇచ్చి జూన్ కి నియామకాలు పూర్తి చేయాలని, వెంటనే న్యాయపరమైన చిక్కులు లేని నోటిఫికేషన్ విడుదల చేసి ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ నిరుద్యోగులకు ఉన్న భయాందోళన పోగొట్టాలని ఉత్తరాంధ్ర నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు పుల్లేటి గణేష్ డిమాండ్ చేయడం జరిగింది

పదో తరగతి పిల్లలకు పరీక్షా సామాగ్రిని అందజేసిన జై భీమ్ సైనిక్ సంస్థ

రామచంద్రపురం :డాక్టర్ బిఆర్అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం వైయస్సార్ నగర్ లో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ఆదివారం జై భీమ్ సైనిక్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. దాతలు ములపర్తి ప్రభాకర రావు, జనసేన నాయకులు నల్లా వెంకటేష్ చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేయడం జరిగింది. ఈ మేరకు పదవ తరగతి పరీక్షా సామాగ్రిని అందజేసిన దాతలకు జైభీమ్ సైనిక్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా ను జయప్రదం చేయండి...!

పశుపక్ష్యాదులకు తాగునీరు అందుబాటులో ఉంచండి...!

వేసవిలో తినే దేశీయ పండ్ల గింజలు ఆరబెట్టాలి...!

ఒక్క సారి వాడి పదిలేసె ప్లాస్టిక్ వద్దే వద్దు...!

జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ...!

మద్దిలపాలెం,:స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా ను జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శిజెవి రత్నం కోరారు. ఈ మేరకు మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా అవగాహన కార్యక్రమం మద్దిలపాలెం లో ఉన్న అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ప్రిన్సిపాల్ సునీత నేతృత్వంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచిన తర్వాత ఆయన మాట్లాడారు. ఎకొవైజాగ్, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛ భారత్ లు విజయవంతంగా అమలు చేయాలని కోరారు.అలాగే ఈ వేసవి కాలంలో పశుపక్ష్యాదులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని కోరారు. విద్యార్థులు అందరూ తమ బాధ్యతగా నీరు రోజూ ఏర్పాటు చెయ్యాలన్నారు.

కేటీఆర్ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ /వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో గూండాల్నాక వ్యవహరిస్తున్నారని వారిని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నేతలు ఆదివారం ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పరమేష్ నల్లగొండ శ్రీనివాసులు తులసిరాజ్ యాదవ్ మొగిలి గంగాధర్ గౌడ్ మనివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సామాజిక మాధ్యమాలలో ముఖ్యమంత్రిని మంత్రులను ఎమ్మెల్యేలను విమర్శించే పని పెట్టుకున్నారని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాదును దళితుల అయినందువల్లే చినచూపు చూస్తూ నువ్వు అని ఏక వచనంతో మాట్లాడారని ఇది వారి సంస్కారానికి వదిలిపెడుతున్నామన్నారు. అనంతరం కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దద్దం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ ఎరుబండి సింహాద్రి అప్పారావు, శ్రీమతి శ్రీదుర్గ గారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన సేవా కార్యక్రమం

పొదిలి(జనం రిపోర్టర్) :కృష్ణా జిల్లా పోరంకికి చెందిన శ్రీ ఎరుబండి సింహాద్రి అప్పారావు గారు, శ్రీమతి శ్రీదుర్గ గారు తమ 39వ వివాహ వార్షికోత్సవాన్ని ఎంతో సత్కార్యంగా జరుపుకున్నారు. వీరి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా పదిమంది నిరుపేదలకు భోజనం పెట్టాలన్న సంకల్పంతో హోప్ ఫౌండేషన్ సహాయంతో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ద్వారా భోజనం అందజేయించారు.ఈ సేవా కార్యక్రమాన్ని హోప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా పొదిలి కాలేజీ రోడ్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తె శ్రీమతి శ్రీ లక్ష్మి దీప్తి, అల్లుడు శ్రీ లీలా హరికృష్ణ, మనుమడు శివేద్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొని తమ ఆనందాన్ని పేదలకు సేవ చేసేలా మార్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, బ్రహ్మారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. సేవా కార్యక్రమాలు సమాజానికి వెలుగునిచ్చే అవకాశాలు. పేదలు, నిరుపేదలు ఆకలితో ఉండకుండా వారికి సహాయం చేయడమే నిజమైన ఆనందం అనే సందేశాన్ని ఈ కుటుంబం అందరికీ తెలియజేసింది.

విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందిన రైతు

పుట్లూరు(జనం రిపోర్టర్) :రామముని రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్గేషియా ఇచ్చి ఆదుకోవాలి,ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు ప్రభుత్వాన డిమాండ్ చేయడం జరిగినది విషయం పుట్లూరు కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ సమీపాన ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి గుడి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం పుట్లూరు మండలం నాయకునిపల్లి గ్రామానికి చెందిన ఎర్రగోలయ్య గారి రామమునిరెడ్డి అనే రైతు నిన్నటి రోజున తన వ్యవసాయ పోలం హెడ్ పీజ్ వేస్తూ విద్యుత్ ఘాతుకానికి గురై మృతి చెందడం జరిగింది, పుట్లూరు మండలం వ్యాప్తంగా రైతులకు సమందించిన వ్యవసాయ విద్యుత్ సమస్యలు సంభవిస్తే విద్యుత్ అధికారులతో పాటు ముని రెడ్డి కూడా స్పందించి రైతులకు సహాయ సహకారాలు అందించేవాడు ఆలాంటి రైతు భాందవుడు ముని రెడ్డి విద్యుత్ ఘాతుకానికి బలి కావడం చాలా బాధాకరం ప్రభుత్వం స్పందించాలి వెంటనే ముని రెడ్డి కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు రంగనాయకులు, సుబ్బారాయుడు, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల కమిటీ

ఉఫాధీహమీపెండింగ్ బిల్లులను కూలీలు ఖాతాలకి తక్షణమే జమ చేయండి డి చిన్నప్ప యాదవ్

జనం న్యూస్ సింగనమల(జనం రిపోర్టర్) : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుసింగనమల మండలం చీలేపల్లి సిపిఐ నూతన గ్రామ మహసభకమిటీ సమావేశము జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ ,గత 10 రోజులుగా గ్రామాల్లో సీపీఐ శాఖ సమావేశాల సందర్భంగా చాలామంది కూలీలు ఉఫాదీహమీ బిల్లులు చాలా రోజుల నుంచి మాకురాలేదనిమాదృష్టికితీసుకురావడముజరిగిందికావునకష్టించి పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే రైతులు ఖాతాలో జమ చేయాలని సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.గ్రామాలలో వ్యవసాయ పనులు లేక ఉఫాదిహమీ పనులకు పోతే బిల్లులు వస్తాయని కష్టపడి పని చేస్తే గత40 రోజులుగా బిల్లులు రాక పండగ పూట కూలీలు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి ,కష్టపడి పనిచేస్తున్నకూలీలకుగిట్టుభాటు కూలిని అందించాలి,ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలి,కూలి 700 రూపాయలకు పెంచాలి మరియు పనిముట్లైన గడార్లు, గడ్డపారలు,

మట్టిమోసే తట్టలు ప్రతి ఒక్క కూలికి అందజేయాలి మరియు ఎండ వేడిమి ఎక్కువ ఉన్నందున టార్పాలిని పట్టలు, మజ్జిగ సౌకర్యం ,మెడికల్ కిట్లు, కూలీలు పనిచేసేచోట అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం.నూతనకమిటీ శాఖాకార్యదర్శి చెన్నప్ప,సహయకార్యదర్శి తాతయ్య,తోమ్మిదిమంది కమిటీ సభ్యులనుఎన్నుకోవడముజరిగింది.ఈ కార్యక్రమంలో చేనేత మండల కార్యదర్శి చేనేత మధు రైతు సంఘం మండల కార్యదర్శి మండల భయన్న నాగరాజు, అజయ్ ,ప్రభాకర, నారాయణస్వామి, లక్ష్మీనారాయణ ,గంగమ్మ, రాము, నారాయణస్వామి,రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రఘడ్ కోట, చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు

కోట అభివృద్ధి కోసం 25 లక్షలు ప్రకటించిన జూపల్లి కృష్ణారావు

అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి / (జనం రిపోర్టర్) :అమరచింత మండలంలోని అతి పురాతన కోటైన చంద్రఘడ్ కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు చేపడతామని రాష్ట్ర అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.ఆదివారం అమరచింత మండల పరిధిలోని చంద్రఘడ్ గ్రామంలో ఉన్న చంద్రగడ్ కోటను మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ తో కలిసి మంత్రి సందర్శించారు. చంద్రఘడ్ కోటపై

ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరంమంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అధ్యయనం జరిపించి వనపర్తి జిల్లాలోని చంద్రగడ్ కోట, దేవాలయ ప్రాచుర్యాన్ని,

చరిత్రను వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చంద్రగడ్ కోట వద్ద మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు రూ. 25 లక్షలు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోట ఇప్పటికే చెక్కు చెదరకుండా కనిపిస్తోందని, ఇందుకు సంబంధించిన చరిత్రను పూర్తిస్థాయిలో పురావస్తు శాఖ తో వెలికి తీసిన అనంతరం మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చరిత్రలోనే తొలిసారి చంద్రగడ్ కోటను సందర్శించి, శివుడిని దర్శించుకున్న మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అని కొనియాడారు. చంద్రగడ్ కోట ప్రచుర్యాన్ని వెలికి తీయడమే కాకుండా, ఇక్కడ అభివృద్ధి చేయాలని మంత్రికి విన్నవించారు. ఆత్మకూర్ చర్ల పరమేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి ఆత్మకూరు మండల కేంద్రంలోని చర్ల పరమేశ్వర స్వామి దేవాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి దర్శించుకున్నారు. పరమేశ్వర స్వామి ఆలయంతో పాటు, చెరువు కట్టపై అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించగా, ఆలయ అభివృద్ధికి ఏమేం కావాలో అన్నీ సమగ్రంగా ప్రతిపాదనలు పంపిస్తే వాటన్నిటిని నెరవేర్చి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు అమరచింత ఎస్సైలు నరేందర్ సురేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు, చంద్రఘడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జెసిబి ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి శంకర్ సుధాకర్ రెడ్డి నల్లారెడ్డి తమ్మిరెడ్డి పసుల రవి శివారెడ్డి భీమన్న ఆత్మకు కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ పరమేష్ నల్లగొండ శ్రీనివాసులు తులసిరాజ్ యాదవ్ రహమతుల్లా మణి వర్ధన్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ,సిఐ జి, కౌ లు ట్ల య్య..

గార్ల దిన్నె , శింగనమల, నార్పల (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలలోని జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని శింగనమల సిఐ కౌ లు ట్ల య్య పత్రిక ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ కౌ లు ట్లయ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు ,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు.పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్లు సిఐ శింగనమల. సర్కిల్.....

నూతన వధూవరులను ఆశీర్వదించిన పాత్రికేయ మిత్రులు

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం సుదనపల్లి గ్రామంలోని మన వార్త రిపోర్టర్ కోడెపాక శ్రీకాంత్ మేఘమాల వివాహానికి హాజరై ఆశీర్వదించిన తోటి పాత్రికేయ మిత్రులు వీరిలో నేటి సాక్షి రిపోర్టర్ సందెల రాజు జనం రిపోర్టర్ పోగుల రాజకుమార్ ప్రజా పక్షం ఎర్ర కుమార్ తెలంగాణ గలం రేణికుంట్ల దుర్గ ప్రసాద్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి బహుమతి ప్రధానం చేశారు.

విద్యార్థిని విద్యార్థులకు, పదవ తరగతి పరీక్షకు వెళ్తున్న వారికిఆల్ ది బెస్ట్ చెప్పారు

నార్పల(జనం రిపోర్టర్) :మండలం,బీజేపీ మండల అధ్యక్షుడు వడ్డీ ప్రభాకర్ రెడ్డినార్పల మండల పరిధిలో పదవతరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని, విద్యార్థులందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న కారణం గా పరీక్ష కేంద్రాలలో తాగునీరు క్రమం తప్పకుండా ఉండేలా చూసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి పరీక్ష సిబ్బంది ని కోరారుఅలాగే ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకి మరియు నార్పల మండలం కి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలియజేసారు..

ఎల్లలు దాటుతున్న అక్రమ మట్టి రవాణా..



షరా “మామూలే

“అంటున్నా పోలీసు.

కన్నెత్తి చూడని రెవెన్యూ అధికారులు.

రాత్రులు పెద్ద పెద్ద శబ్దాలతో మట్టి తరలింపు..

మట్టి లారీల రవాణాను అడ్డుకున్న నండూరు గ్రామస్తులు..

పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం..

పొన్నూరు మార్చి 16.జనం రిపోర్టర్:కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు అక్రమ రవాణా ఇసుక, మట్టి, గ్రావెల్ ను అడ్డుకట్ట వేసి ప్రజలకు సుపరిపాలన జవాబుదారీ పాలనకు బాటలు వేసి అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న తరుణంలో కొందరు మట్టి మాఫియా చీకటిలో అక్రమంగా మట్టిని యదేచ్ఛగా తరలిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అనుమతి లేని మట్టిని పెద్దపెద్ద టర్బో లారీలలో పొన్నూరు ప్రాంతానికి రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్నాయి. గత రెండు నెలల నుండి పొన్నూరు మండల ,పట్టణ ప్రాంతంలో మాఫియా పదుల సంఖ్యలో లారీల మట్టిని తరలిస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ%శీ% పరిధిలోని కాకుమాను మండల శివారులో అక్రమంగా మట్టిని తవ్వి రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజాము 3గంటల వరకు పదుల సంఖ్యలో టర్బో లారీలలో తరలిస్తున్నారు. టర్బో లారీలు పట్టణలోని వివిధ ప్రాంతాలలో యదేచ్ఛగా రవాణా చేస్తున్న రాత్రివేళ గస్తీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తూ షరా “మామూలే “అంటున్నారు.

మట్టి లారీలను అడ్డుకున్న గ్రామస్తులు..

గత నెలలో కాకుమాను మండల అప్పాపురం, రేటూరు గ్రామాల శివారు ప్రాంతాలలో అక్రమంగా మట్టి తవ్వి బోడిపాలెం, నండూరు గ్రామాల మీదగా జి బి సి రోడ్డు పై పొన్నూరు ప్రాంతానికి తరలిస్తున్న మట్టి లారీలను నండూరు గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. తమ గ్రామం లో రాత్రివేళ లారీలు తిరగటానికి వీలులేదని పెద్ద పెద్ద శబ్దాలు వచ్చి తమకు భంగం వాటిల్లుతుందని ప్రధాన రోడ్లు గుంతల మయంగా మారి తమ గ్రామస్తులకు ఆటంకంగా ఉంటుందని మట్టి లారీలను అడ్డుకున్నారు .దీంతో మట్టి మాఫియా ఆ గ్రామాల మీదగా మట్టిని తరలించటం ఆపేశారు.కోతివానిపాలెం, పెద్దపాలెం ,వల్లభ రావు పాలెం మీదగా పొన్నూరు ప్రాంతానికి ప్రస్తుతం టర్బో లారీలలో మట్టి ని తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామ అధికారులకు పోలీసులకు మామూలు ఇచ్చి కేవలం రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తున్నారు.కోతివానిపాలెం, పెద్దపాలెం, బండ్లవానిపాలెం గ్రామ ప్రజలు మట్టి తరలింపు విషయాన్ని గ్రామాధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని లారీలను తామే అడ్డుకుంటామని హెచ్చరించారు. యదేచ్ఛగా పెద్ద పెద్ద టర్బో లారీలు రోడ్లపై తిరగటంతో ఇటీవల ప్రభుత్వ కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్డు మరమ్మత్తులు చేసిన ఫలితం లేదని ఆర్ అండ్ బి అధికారులు చెప్పకనే చెబుతున్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతో ఇప్పటికే పలు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని టన్నులకొద్ది మట్టిని టర్బో లారీలలో తరలించటంతో ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కసుకర్రు గ్రామ ప్రధాన రహదారి గుంతలమయంగా ఏర్పడిందని లారీలు తిరగటం వలన పూర్తిగా పాడైపోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత రెండు నెలల నుండి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా ఆగడాలను అడ్డుకట్ట వేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

రోబోలతో సెర్చ్ ఆపరేషన్.. టన్నెల్‌లో ప్రస్తుత పరిస్థితి ఇదే

మహబూబ్‌నగర్ జిల్లా: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం 23 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కేవలం ఒక మృతదేహం మాత్రమే లభ్యం అయింది. మిగిలిన ఏడు మృతదేహాల కోసం నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. 12 ఏజెన్సీలకు చెందిన 650 మంది సభ్యులు షిఫ్టుల వారిగా సహాయక చర్యలు చేపడుతున్నారు. పెద్ద మొత్తంలో పేరుకుపోయిన బురద భారీగా ఉబికి వస్తున్న ఊటనీరు పనులకు ఆటంకంగా మారింది. రోబోల వినియోగంతో సహాయక చర్యలు ముమ్మరం అవుతాయని భావిస్తున్నా ఇంకా రోబోల పని ప్రారంభం కాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్ రోబోలు మూడింటిని వినియోగించనున్నారు. ఒక్కో మిషన్ నిమిషానికి వెయ్యి క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల బురద, మట్టిని తొలగిస్తోంది. మానవుల కంటే 15 రెట్లు అధికంగా ఈ రోబోల పని చేస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. టన్నెల్ ప్రమాద జీరో పాయింట్ వద్ద 50 మీటర్ల పరిధిలో ప్రమాదకరంగా ఉండటంతో అక్కడ ఈ రోబోలు వినియోగించాలని నిర్ణయించారు. రోబోలు సమర్థవంతంగా పనిచేసేందుకు కావాల్సిన అదనపు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ సూచించిన డి1 నుంచి డి2 అనుమానిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతున్నారు. అయినా మృతదేహాల ఆచూకీ లభించడం లేదు. మరో వైపు డిజాస్టర్ మెనేజ్‌మెంట్ కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాగావత్ సంతోష్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ నిత్యం ఉదయం, సాయంత్రం సహాయ బృందాల హెడ్స్‌తో సమీక్షలు నిర్వహిస్తూ వారికి కావాల్సిన సూచనలు, సలహాలు, పరికరాలు సమకూర్చుతున్నారు. గడిచిన 23 రోజులుగా తమ వారి ఆచూకీ కోసం ఓవైపు జార?ండ్ పంజాబ్ జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన బాధిత కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. భారీగా ఊరుతున్న సీపేజ్ వాటర్ బురదను తొలగించడం కష్టంగా మారింది. దక్షిణ మధ్య రైల్వే వారి సహకారంతో ప్లాస్మా కట్టర్స్ థర్మల్ కట్టర్స్‌తో టిబిఎం మిషన్ విభాగాలను కట్ చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపిస్తున్నారు మొత్తంగా సహాయ చర్యలు ముమ్మరం చేసినా భారీగా పేరుకుపోయిన శిథిలాలు బురద ఊట నీరుతో సహాయక చర్యలకు అడుగడుగున ఆటంకాలు ఎదురవుతున్నాయి.

ఎంపీ డీకే అరుణ ఇంట్లో కలకలం

హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లోని ఎంపీ డీకే అరుణ ఇంట్లో కలకలం రేగింది. ఓ అగంతకుడు అర్ధరాత్రి ఆమె ఇంట్లోకి చొరబడ్డాడు. ముసుగు, గ్లౌజులు ధరించి ఇంట్లోకి ప్రవేశించాడు. అనంతరం, ఇంట్లో కిచెన్,హాల్‌సీసీ కెమెరాలు ఆఫ్ చేశాడు. గంటన్నరపాటు ఇంట్లో కలయతిరిగాడు. అయితే,దుండగుడు వచ్చిన సమయంలో డీకే అరుణ ఇంట్లో లేకపోవడం ప్రమాదమే తప్పింది. మరోవైపు, డీకే అరుణ ఇంట్లో ఎలాంటి దొంగతనం జరగకపోవడంపై కుట్రకోణం దాగి ఉందని డీకే అరుణ కుటుంబ సభ్యుల అనుమానం వ్యక్తం చేశారు. దీంతో డీకే అరుణ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆమె ఇంట్లో పోలీసులు, క్లూస్ టీమ్ విచారణ చేపట్టారు. తనపై ఏదైనా కుట్ర కు ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్న ఎంపీ డీకే అరుణ.. తన ఇంటికి భద్రత పెంచాలని కోరారు.

ఓటమి భయంతోనే తమిళనాడులో కొత్త డ్రామా

హైదరాబాద్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్, త్రిభాష విధానంపై రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని డీఎంకే వితండవాదం చేస్తోంది. డీలిమిటేషన్, జాతీయ విద్యావిధానంపై దివాలాకోరుతనంతో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఓటమి నుంచి తప్పించుకోవడానికి డీఎంకే తప్పుడు ప్రచారం చేస్తోంది. దీన్ని బూచిగా చూపించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులో లిక్కర్ సరఫరాలో కుంభకోణం తెరపైకి వచ్చింది. డీఎంకే నేతలు కోట్ల రూపాయలు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. లిక్కర్ స్కాం దృష్టి మళ్లించడానికే డీఎంకే.. దక్షిణాదికి అన్యాయం అనే వాదనను లేవనెత్తింది. త్రిభాషా విధానం బ్రిటిష్ కాలం నుంచే అనేక సంవత్సరాలుగా అమలు జరుగుతోంది. త్రిభాషా విధానంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ఓటమి భయంతో స్టాలిన్ బురద జల్లుతున్నారు అని వ్యాఖ్యలు చేశారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్.. విమానం ఎమర్జెనీ ల్యాండింగ్

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎమర్జెనీ ల్యాండింగ్ అయ్యింది. కౌలాలంపూర్ ఎయిర్ ఏషియా విమానంలో సాంకేతిక లోపం ఏర్పడటంతో ఏటీసీ అధికారులకు పైలట్ సమాచారం ఇచ్చారు. పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండింగ్ చేశాడు. 73 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వారం క్రితం కూడా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘోర విమాన ప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించటంతో పెను ప్రమాదమే తప్పింది. ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం 150 మంది ప్రయాణికులతో గోవా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మీదుగా విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు బయలుదేరింది. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులు ఫైట్ ల్యాండింగ్ చేయడానికి ఏటీసీ అధికారులు అనుమతించారు. ఏటీసీ నుంచి క్లియరెన్స్ రావటంతో.. పైలట్ విమానాన్ని డౌన్ చేశాడు. అయితే అప్పటికే రన్‌వేపై టేకాఫ్ తీసుకోవడానికి మరో విమానం రెడీగా ఉండగా.. దాన్ని గమనించిన పైలట్ అప్రమత్తమయ్యాడు. వెంటనే తన విమానాన్ని గాల్లోకి లేపాడు. దీంతో ఘోర ప్రమాదం తృటిలో తప్పిపోయింది. పైలట్ అప్రమత్తంగా వ్యవహరించటంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

వినియోగదారు హక్కు అనేది ఒక నిర్వచనం ప్రకారం, వినియోగదారుడు ఉపయోగిస్తున్న వస్తువు నాణ్యత, పరిమాణం, శక్తి, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి తగిన సమాచారాన్ని కలిగి ఉండడమే కాక వినియోగదారుగా ఏదైనా దుష్ప్రవర్తనకు వ్యతిరేకంగా రక్షించబడే హక్కు. వినియోగదారుడు మార్కెట్‌లో రాజుగా చెప్పబడుతున్నందున అతను ప్రాథమిక అవసరాల హక్కు, భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు, పరిహారం పొందే హక్కు, విద్య హక్కు, ఆరోగ్యకరమైన పర్యావరణ హక్కు పేరుతో ఎనిమిది హక్కులను వినియోగించుకోవాలి. ప్రముఖ అమెరికన్ రాజకీయ కార్యకర్త, రచయిత రాల్ఫ్ నాడెర్ అనే మేధావిని వినియోగదారుల ఉద్యమ పితామహుడుగా పేర్కొంటారు. ఈ దినోత్సవం అన్ని వినియోగదారుల ప్రాథమిక హక్కులను ప్రోత్సహించడానికి, ఆ హక్కులను గౌరవించి, రక్షించమని ప్రోత్సహించడానికి ఒక అవకాశం కలిగిస్తుంది. 1983లో మొదటిసారిగా పాటించబడిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం, వినియోగదారుల అవగాహనను ప్రోత్సహించడానికి కీలకమైన కార్యక్రమంగా మారింది. 42 సంవత్సరాలుగా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ సంస్థ వినియోగదారుల ఉద్యమాన్ని కలిసి జరుపుకోవడానికి ప్రచారాన్ని నిర్వహిస్తోంది, వినియోగదారులను ప్రభావితం చేసే సమస్యలపై ప్రపంచవ్యాప్త చర్యను సమీకరించడంలో సహాయపడటానికి వినియోగదారుల అంతర్జాతీయ సభ్యులు ప్రతి సంవత్సరం ప్రచార అంశాన్ని ఎంచుకోవడానికి సహాయం చేస్తారు. ఈ 2025 సంవత్సరం, ఈ దినోత్సవ పిలుపు 'సుస్థిర జీవనశైలికి న్యాయమైన పరివర్తన'. ఇది ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకోవడానికి, స్థిరమైన జీవన విధానాలకు న్యాయమైన, సమగ్రమైన మార్పు అత్యవసర అవసరాన్ని నొక్కి చెబుతుంది. 1980ల నాటికి ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువుల పరిశ్రమలో గణనీయమైన పురోగతి, విస్తరణ జరిగింది. ఇది వివిధ రకాల వినియోగ వస్తువులను మార్కెట్‌కు ఆకర్షించింది. అయితే లోపభూయిష్టమైన సమాచారం, వ్యాపారులు, తయారీదారుల నియంత్రణ కారణంగా వినియోగదారు సార్వభౌమాధికారాన్ని కూడా ప్రభావితం చేసింది. టెలివిజన్, వార్తాపత్రిక లేదా మ్యాగజైన్‌లపై వారి ప్రకటనలపై పరిమిత పర్యవేక్షణ ఉండేది. అయితే, ఈ తయారీదారులు అందించిన సేవలు అనుకున్నంత తృప్తిగా లేవు. భారతీయ మార్కెట్‌లో కల్తీ, తక్కువ -ప్రామాణిక కథనాల సంఖ్యను జోడించే వివిధ సంస్థలచే వినియోగదారుల వస్తువులను తయారు చేశారు. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి, వినియోగదారులకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం అనేక నిబంధనలను ప్రవేశపెట్టింది. అందులో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ 1872, సేల్ ఆఫ్ గూడ్స్ యాక్ట్ 1930, స్టాండర్డ్ ఆఫ్ వెయిట్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976 మొదలైనవి ఉన్నాయి. ఈ చర్యలు వినియోగదారునికి కొంత ఉపశమనాన్ని అందించాయి. అయితే కల్తీ నాణ్యత లేని వస్తువుల సమస్యల పరిష్కరించడానికి 1986 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకువచ్చారు. 1986లో, వినియోగదారుల రక్షణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. ఈ బిల్లు డిసెంబర్ 24, 1986న రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చింది. కాబట్టి, ఈ రోజు ప్రాముఖ్యతను గుర్తుచేసుకోవడానికి, డిసెంబర్ 24ని జాతీయ వినియోగదారుల దినోత్సవంగా గుర్తించడం జరిగింది. భారతదేశంలో వినియోగదారుల హక్కు నినాదం మీ ఉత్పత్తులు, మీ హక్కులు. వినియోగదారుల రక్షణ చట్టం ఉద్దేశం వినియోగదారుల వివాదాలను పరిష్కరించడం ఈ వివాదాల పరిష్కారం కోసం వినియోగదారుల కౌన్సిల్‌లు ఇతర అధికారాలను ఏర్పాటు చేయడంలో సహాయం చేయడం. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇది విజయవంతం అయినప్పటికీ, ఆన్‌లైన్ లావాదేవీలు లేదా టెలీషాపింగ్‌కు సంబంధించిన నిబంధనల లేకపోవడం, అనేక రకాల మోసపూరిత అన్యాయమైన పద్ధతుల పరిష్కరించడానికి ఈ చట్టంలో చర్యలుచేర్చబడలేదు. ఉత్పత్తి బాధ్యతకు సంబంధించిన కేటాయింపు లేకపోవడం, నిబంధనలు లేకపోవడం వంటి కొన్ని లోపాలు ఉన్నాయి. అన్యాయమైన ఒప్పందాలకు సంబంధించినది, ఇ- కామర్స్ వెబ్‌సైట్‌లకు కేటాయింపులు లేకపోవడం, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగం కోసం ఎటువంటి నిబంధనలు లేవు. అందువలన వినియోగదారుల రక్షణ చట్టం 2019 వినియోగదారుల రక్షణ చట్టం తీసుకు వచ్చారు. 2019లో ఈ విభాగంలో మూడు కొత్త పద్ధతులు జోడించబడ్డాయి. ఉత్పత్తి బాధ్యత అనే భావన, 'అన్యాయమైన కాంట్రాక్ట్' నిబంధన కూడా ప్రవేశపెట్టబడింది. ఇది వినియోగదారు హక్కులలో మార్పును కలిగిస్తుంది. ప్రత్యక్ష అమ్మకం, ఇ- కామర్స్ కోసం కొత్త నిబంధన, రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయి కమిషన్‌లను జత చేయాలని ఆదేశిస్తుంది, జిల్లా కమిషన్‌లు ఫిర్యాదులను స్వీకరించడానికి విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు, ఉత్పత్తులు 50 లక్షల రూపాయలకు మించకూడదు. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ 50 లక్షల రూపాయలకు మించినప్పటికీ రెండు కోట్ల రూపాయలకు మించని పక్షంలో ఫిర్యాదులను స్వీకరించడానికి రాష్ట్ర కమిషన్లకు అధికార పరిధి ఉంటుంది. విక్రేతకు పరిగణనలోకి తీసుకున్న వస్తువులు, సేవలు లేదా ఉత్పత్తుల విలువ రెండు కోట్ల రూపాయలకు మించి ఉంటే ఫిర్యాదులను స్వీకరించడానికి జాతీయ కమిషన్ అధికార పరిధిని కలిగి ఉంటుంది. వినియోగదారు అవగాహన అనేది వస్తువులు, ఉత్పత్తులు, పరిపాలనలు కొనుగోలుదారుల అధికారాల గురించిన డేటా, సమాచారం గురించి కొనుగోలుదారుకు తెలుసని నిర్ధారించే ప్రదర్శన. వినియోగదారులు తాము కొనుగోలు చేసే ఉత్పత్తులు, సేవల గురించి ఖచ్చితమైన, నిష్పాక్షికమైన సమాచారాన్ని పొందగలగాలి. ఇది వారి ఆసక్తుల ఆధారంగా ఉత్తమ ఎంపికలను చేయడానికి, వ్యాపారాలచే తప్పుగా ప్రవర్తించబడకుండా లేదా తప్పుదారి పట్టించబడకుండా నిరోధిస్తుంది. వినియోగదారు అవగాహన, వినియోగదారు హక్కులు కొన్ని సాధారణ లక్షణాలను కలిగి ఉన్నప్పటికీ, వినియోగదారు హక్కు అనేది వినియోగదారుల అవగాహనకు భిన్నంగా ఉంటుంది. వినియోగదారులలో చైతన్యం తీసుకురావడానికి ఇంగ్లీష, ప్రాంతీయ భాషలలో వినియోగదారుల అవగాహనను పెంపొందించడం కోసం కాలానుగుణ ఉత్పత్తి నిర్దిష్ట బుక్‌లెట్‌లు, కరపత్రాలు, క్యాసెట్‌లు, సిడిలు, ప్లేడ్‌లు, డాక్యుమెంటరీ ఫిల్మ్‌లు, ఇతర మాస్ కమ్యూనికేషన్ పరికరాలను ప్రచురించాలి. అప్పుడే వినియోగదారుల హక్కులు పరిరక్షించబడతాయి.

దార్శనికుడు ఫాదర్ కొలంబో



ఫాదర్ అగస్టో కొలంబో (జననం 15 మార్చి 1927 మరణం 31 ఆగస్టు 2009) ఉత్తర ఇటలీలోని కోమో ప్రావిన్స్‌లోని కాంటూ అనే చిన్న పట్టణంలో ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం లో జన్మించారు. 1952లో భారత దేశానికి బయలుదేరారు. పిఐఎంఇ (పొంటిఫికల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫారిన్ మిషన్స్) సంస్థ 1855 నుండి పని చేస్తోంది. ఆ సంవత్సరాల్లోనే భారతదేశంలోని సామాజిక అణచివేత గురికాబడినవారు బౌద్ధమతం, క్రైస్తవ మతం వైపు మొగ్గుచూపుతున్నారు. అగస్టో మూడు పారిష్‌లతో కూడిన ఖమ్మం డయోసెస్ (1988) స్థాపకుల్లో ఒకరు. భారతదేశంలో దాదాపు అరవై సంవత్సరాల మిషన్‌లో, అతను మతసంబంధమైన పనితోపాటు, దీనులకు, అభాగ్యులకు, కడుపేదవారి ప్రోత్సాహానికి అనేక కార్యక్రమాలను రూపొందించాడు.పేదలకు గృహాలు, సాంప్రదాయ చేతిపనుల ఉత్పత్తి , అమ్మకాలకు సహకార సంస్థలు, దళితుల భూములకు చట్టపరమైన రక్షణకు అతని నిబద్ధత, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా పోరాడటానికి గ్రామీణ బ్యాంకులు, కుష్టురోగులకు ఆరోగ్య సంరక్షణ, విద్య, అక్షరాస్యతను మొదలైనవి కల్పించుటలో కొలంబో బడుగు బలహీనవర్గాలకు దగ్గర అయ్యారు. ఫాదర్ కొలంబో పేరు వినగానే వారిని ప్రత్యక్షంగా చూసిన వారికి నీతినిజాయితీ, క్రమశిక్షణ, సేవాగుణం, దయాగుణం, ప్రేమ, సహనం, మనుషుల్ని మనుషులుగా ప్రేమించడం లాంటి సుగుణాలు గుర్తుకొస్తాయి. ఫాదర్ కొలంబో తెలుగు నేలపై నిశ్శబ్ద సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో విజయం సాధించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. లక్షలాది మంది పేద విద్యార్థులకు విద్యని అందించడంతోపాటు ఎంతోమంది నిరుపేద, సామాజికంగా వెలివేయ బడినటువంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను, దీనులను చేరదీసి వారికి సామాజిక, ఆర్థిక భద్రతను కల్పిస్తూ ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపడం జరిగింది. ఫాదర్ కొలంబో ఒక వ్యక్తి సమాజంలో ఎంతైనా మార్పు తీసుకురాగలరు అని నిరూపించగలిగారు. వారు సైకిల్‌పైన గ్రామగ్రామాలని తిరుగుతూ గ్రామంలో ఉన్న చివరి పేదగుడిసె దగ్గరికి వెళ్లి వారితో దైవ సేవ చేస్తూనే పేదరిక నిర్మూలన ప్రణాళికలను రచిస్తూ, పేద రైతులకు సబ్సిడీ పైన విద్యుత్ మోటార్లు, డీజిల్ మోటార్లు ఇవ్వడం వారు తీసుకున్న వస్తువులకు నామమాత్రపు ధరని వాయిదా పద్ధతులలో వసూలు చేస్తూ అలా బావిలను త్రవ్వించటం, వ్యవసాయ అనుబంధ పరికరాల్ని అందించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర గ్రామాల్లో చేయటం జరిగింది. వారికి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారి పిల్లల్ని పాఠశాలలకు పంపే విధంగా ప్రోత్సహించేవారు. పేదలు గృహాలు నిర్మించుకోవడానికి రేకులను సహాయం చేయడం, ఇటుకలను కొనివ్వడం పేదల గృహ నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించేవారు. ఎంతో మంది పేదలు గుడిసెల్లో కాకుండా పక్కా ఇండ్లలో నివసించడానికి అతని ఆలోచనలు, అతను కల్పించిన సదుపాయాలు నేటికీ చెక్కుచెదరకుండా పేదలకు ఉపయోగపడుతున్నాయి. తను నిర్మించిన ఆసుపత్రులు నేటికీ పనిచేస్తున్నాయి. నిరుపేదల సంక్షేమానికి విద్యయే మార్గంగా అడుగులు వేసిన -కొలంబో విదేశీయుడు అయినా నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని చూపిస్తూ మన ప్రాంతవాసుల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యడం కోసం కృషిచేశారు. వ్యక్తిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అనేది ఎంత వాస్తవమో, ఆ విధంగా మన ప్రాంతవాసులను మహోన్నతులుగా తీర్చిదిద్దుటకు కొలంబో సమాజం పట్ల ప్రేమ తో, అంకితభావంతో సేవచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారు స్థాపించిన కళాశాలలో, పాఠశాలలో ప్రవేశాలకు ఎంతో పోటీపడేవారు. పేదలకు అనుగుణంగా కార్పొరేట్ విద్యని పేదల స్థాయికి తీసుకొచ్చిన మహోన్నత నాయకుడు ఫాదర్ కొలంబో కరుణాపురంలో జెఎన్‌జె కళాశాల విద్యానికేతన్ కళాశాల, పాఠశాల వరంగల్ మెడికల్ కళాశాల, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పాఠశాలలు, కళాశాల, యశ్వాన్తపూర్‌లో ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి పేదలకు, బడుగు బలహీన వర్గాలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం ద్వారా అక్కడ చదివిన ఎంతో మంది పేద విద్యార్థులు నేడు ఎన్నో ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించడం జరిగింది. కార్పొరేట్ స్థాయిలో వసతులు కల్పించి అతి తక్కువ ఫీజులు, పేదలకు ఫీజుల రాయితీలు కల్పించేవారు. ప్రతి సంవత్సరం 1700 మందికి పైగా గ్రామీణ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను సంపాదించడానికి సేవలందిస్తోంది. ఫాతిమా చారిటబుల్ ట్రస్ట్‌ని స్థాపించి దాని ద్వారా శాశ్వతంగా పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శం. చిన్నతనం నుండే సామాజిక స్పృహ దైవభక్తి మెండుగా ఉండేవి. వారు నిర్మించిన బిల్డింగులు నేడు ప్రభుత్వ గురుకుల పాఠశాలలుగా వేలాది మంది విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయి. వారు ఒక ఇంజనీర్‌గా, ఒక డాక్టర్ గా, ఒక శిల్పిగా వారు నిర్మించిన బిల్డింగ్‌లు సజీవ సాక్షాలు. 30 సంవత్సరాల క్రితం నిర్మించిన బిల్డింగులు కూడా నేడు పటిష్టమైన స్థితిలో ఉండి వేల మంది విద్యార్థులకు వసతి గృహాలుగా సేవలందిస్తున్నాయి. వారి ఆశయాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే వారి ఆత్మీయ వారసుడు ఫాదర్ సుధాకర్ రెడ్డి కృషి అభినందనీయం. వారు లేరనే లోటే కానీ, వారి ఆశయాలు కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులు సమర్పిస్తున్నాం.

బాపూ! ఈ దుర్గతి బాపు!!



శాంతి, అహింసలే ఆయుధాలుగా సమరం సాగించి దేశ బానిసత్వ శృంఖలాలు పగులగొట్టి, స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మాగాంధీ ఆశయాలే భారత ప్రజల పంచప్రాణాలు. ఆ మహాత్ముని హత్యా సంఘటన చరిత్రలో చెరగని విషాదం. అటువంటి విషాద సంఘటనను పాఠ్యప్రణాళిక నుంచి తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం క్షమించరానిది. పైగా గాంధీజీ హత్యకు గురికావడం అందరికీ తెలిసిందేనని, అది మళ్లీమళ్లీ గుర్తు చేయవలసిన అవసరం లేదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంట్ వేదికగా ప్రకటించడం వెనుక ఆర్ఎస్ఎస్ భావజాల ప్రభావం ఉందని తెలుస్తోంది. మహాత్ముడిని బలిగొన్నది ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ఘాట్సే అన్నది అందరికీ తెలిసిందే. యథారాజ తథా ప్రజ అన్నట్టు కేంద్రంలో పాలనలో ఉన్న పెద్దల ఆలోచనల బట్టే ఈ నిర్ణయాలు వెలువడుతుంటాయి. మరో ముఖ్యమైన సంఘటన కేరళలో నెయ్యట్టింకర పట్టణంలో గాంధేయవాది పి. గోపీనాథన్ అయ్యర్ విగ్రహాన్ని బుధవారం సాయంత్రం గాంధీజీ మునిమనుమడు తుషార్ గాంధీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటిష్ పాలకులు కన్నా ఆర్ఎస్ఎస్ మరింత ప్రమాదకారి అని ఆరోపించారు. బిజెపిని మనం ఓడించగలం కానీ ఆర్ఎస్ఎస్ విషం లాంటిదనీ, దీనిపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇప్పటికే ఇది కేరళలో ప్రవేశించిందని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్, బిజెపి మద్దతుదారులకు కోపం తెప్పించి ఆయన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని నిరసన నినాదాలు చేశారు. తుషార్ గాంధీ ప్రయాణిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. దీన్ని బట్టి గాంధీవాదానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ భావజాలం ఎలా చాపకింద నీరులా విస్తరిస్తోందో స్పష్టమవుతోంది. కమలనాథులకు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చరిత్ర బొత్తిగా లేకపోయినా మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ సారథులైన గాంధీల కుటుంబ పెద్ద, ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూను బద్ధ శత్రువులుగానే చూస్తున్నారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తమ ప్రియతమ నాయకులని, తమ ఆదర్శ పురుషులని చెప్పుకొంటుంటారు. కానీ గాంధీజీ అహింసా సిద్ధాంతానికి, నిరాయుధ విధానానికి విరుద్ధంగా మతోన్మాదంతో ముస్లిం మైనారిటీలు, దళితులను హింసాత్మకంగా అణిచివేయడానికి పాల్పడుతున్న సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి దారుణ సంఘటనలను దేశాధినేతగా ప్రధాని మోడీ బాహాటంగా ఖండించిన సందర్భాలు కనిపించవు.దీన్నిబట్టి గాంధీజీపై వారికి ఎంత భక్తిశ్రద్ధలున్నాయో తెలుస్తోంది. గాంధీ హంతకుడు నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడుగా మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి నాయకురాలు సాధ్వీ ప్రజ్ఞాసింగ్ కీర్తించడం, దాన్ని బిజెపి పెద్దలెవరూ ఖండించకపోవడం వాస్తవదూరం కాదు. 2022లో గాడ్సేను విమర్శిస్తూ ట్వీట్ చేశారన్న ఆరోపణపై గుజరాత్‌లోని వడ్గామ్ నియోజకవర్గ దళిత నేత జిగ్నేశ్ మేవానీని 2022 ఏప్రిల్ 20 రాత్రి అసోం పోలీస్‌లు అకస్మాత్తుగా అరెస్టు చేసి ఎక్కడికో తీసుకెళ్లడం అత్యంత వివాదాస్పదమైంది. పాలకులకు నచ్చని వారిని చట్టం ఏమైనా చేస్తుందనడానికి ఈ సంఘటన ఉదాహరణ. చివరికి న్యాయస్థానాలు కూడా మేవానీకి అండగా నిలవలేకపోయాయి. 2022 లోనే గాంధేయ వాదానికి సమాధి కట్టే మరో ప్రయత్నం జరిగింది. పార్లమెంట్ ఆవరణలో శాంతియుత ధర్నాలు, దీక్షలు చేపట్టరాదంటూ ప్రభుత్వం ఒక బులెటిన్ విడుదల చేసింది. వెంటనే ప్రతిపక్షాలు దీనిపై విరుచుకుపడ్డాయి. తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రి ఈ బులెటిన్‌ను, దానితోపాటు తన అభిప్రాయాన్ని ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ ఆవరణనుంచి గాంధీ విగ్రహాన్ని, రాజ్యాంగంనుంచి 19(1ఎ) అధికరణను తొలగించాలని గట్టిగా వ్యాఖ్యానించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎంపిలకు నిరసనకు అవకాశం నిరాకరించినప్పుడు పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి తమ గోడు చెప్పుకొంటూ నిరసన ప్రదర్శనలు చేసుకునే హక్కు సభ్యులకు ఉండేది. దానిని కూడా నిరాకరించడం కంటే గాంధేయానికి సమాధి ఇంకేముందన్న తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. సభ అయినా, సమావేశం అయినా, మరే కార్యక్రమం అయినా ప్రజల హక్కులను కాలరాస్తున్నప్పుడు దానిని శాంతియుతంగా ప్రతిఘటించడం సహజం. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాటంలో మహాత్మాగాంధీ ఆశ్రయించిన తిరుగులేని అహింసాయుధాలు ధర్నా, దీక్ష, సత్యాగ్రహం యావత్తు ప్రపంచానికే ఆదర్శమయ్యాయి. అలాంటిది దేశ శిఖరాగ్ర ప్రజాస్వామిక సంస్థ పార్లమెంట్ ఆవరణలోనే ధర్నాలు చేయరాదంటే గాంధీ మార్గాన్ని నియంత్రించడమే. వాక్‌స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు రాజ్యాంగంలో 19వ అధికరణం ద్వారా హామీ కల్పించారు. శాంతియుతంగా, ఆయుధాలు లేకుండా సమావేశం కావడానికి, సభలు జరుపుకోవడానికి అవసరమైన స్వేచ్

మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్..

త్వరలోనే జర్మనీని వెనక్కునెట్టి..

భారత్ 2028 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వ్యక్తం చేసింది. ప్రపంచంలోనే అత్యంత డిమాండ్ ఉన్న వినియోగ మార్కెట్‌గా భారత్ మారుతోందని, స్థూల ఆర్థిక స్థిరత్వానికి తోడు మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రపంచ ఉత్పాదకతలో భారత్ తన వాటాను పెంచుకుంటుందని తెలిపింది.2023 నాటికి 3.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, 2026 నాటికి 4.7 ట్రిలియన్ డాలర్లకు విస్తరించడం ద్వారా యూఎస్, చైనా, జర్మనీ తర్వాత నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. 2028 నాటికి 5.7 ట్రిలియన్ డాలర్లతో జర్మనీని అధిగమించి భారత్ మూడవ స్థానానికి చేరుతుందని పేర్కొంది. 1990లో ప్రపంచంలో 12వ స్థానంలో ఉన్న భారత్, 2000 నాటికి 13వ స్థానానికి దిగజారిందని, తిరిగి 2020లో 9వ స్థానానికి మరియు 2023లో 5వ స్థానానికి మెరుగుపడిందని వివరించింది. ప్రపంచ జీడీపీలో 3.5 శాతంగా ఉన్న భారత్ వాటా 2029 నాటికి 4.5 శాతానికి చేరుతుందని తెలిపింది.

మోర్గాన్ స్టాన్లీ మూడు రకాల అంచనాలు

భారత ఆర్థిక ప్రగతి విషయంలో మోర్గాన్ స్టాన్లీ మూడు రకాల అంచనాలు వేసింది. "బేర్ కేసులో (ప్రతికూల పరిస్థితుల్లో) భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి ఉన్న 3.65 ట్రిలియన్ డాలర్ల స్థాయి నుంచి



2035 నాటికి 6.6 ట్రిలియన్ డాలర్లకు విస్తరించొచ్చు. బేస్ కేసులో (తటస్థ పరిస్థితుల్లో) 8.8 ట్రిలియన్ డాలర్లకు, బుల్ కేసులో (సానుకూల పరిస్థితుల్లో) 10.3 ట్రిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతుంది" అని తెలిపింది. 2025లో తలసరి ఆదాయం 2,514 డాలర్లుగా ఉంటే, బేర్ కేసులో 4,247 డాలర్లకు, బేస్ కేసులో(తటస్థ పరిస్థితుల్లో) 5,683 డాలర్లకు , బుల్ కేసులో 6,706 డాలర్లకు వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. "అంతర్జాతీయ ఉత్పాదకతలో భారత్ వచ్చే దశాబ్ద కాలంలో తన వాటాను పెంచుకుంటుంది. జనాభాలో వృద్ధి, స్థిరమైన ప్రజాస్వామ్యం, విధానపరమైన మద్దతుతో స్థూల ఆర్థిక స్థిరత్వం, మెరుగైన మౌలిక సదుపాయాలు, పెరుగుతున్న వ్యాపార వర్గం, సామాజిక పరిస్థితుల్లో మెరుగుదల అనుకూలించనున్నాయి" అని మోర్గాన్ స్టాన్లీ నివేదిక తెలిపింది.

భారీగా విస్తరిస్తున్న భారత్ వినియోగ మార్కెట్

ప్రపంచంలో టాప్ వినియోగ మార్కెట్‌గా భారత్ అవతరించనుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వ్యక్తం చేసింది. ఇంధన పరివర్తన దిశగా భారత్ అతిపెద్ద మార్పును చూడనుందని, జీడీపీలో రుణ నిష్పత్తి పెరుగుతోందని, అదే సమయంలో జీడీపీలో తయారీ రంగం వాటా కూడా వృద్ధి చెందుతోందని పేర్కొంది.

కోలుకుంటున్న ఆర్థిక వ్యవస్థ

ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందని మోర్గాన్ స్టాన్లీ తెలిపింది. "ఇటీవలి వారాల్లో అధిక ఫ్రీక్వెన్సీ సంకేతాలు మిశ్రమంగా ఉన్నాయి. కానీ, కొన్ని నెలల క్రితంతో పోల్చి చూస్తే మెరుగ్గా ఉన్నాయి. ద్రవ్య, పరపతి విధాన మద్దతుకు తోడు, సేవల ఎగుమతులు పుంజుకోవడంతో 2024 ద్వితీయార్ధంలో మందగమనం నుంచి వృద్ధి కోలుకుంటుందని భావిస్తున్నాం" అని పేర్కొంది. 2024-25లో జీడీపీ 6.3 శాతం మేర, 2025-26లో 6.5 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.

భారత్ జీడీపీ వృద్ధి 6.5 శాతం : మూడీస్ అంచనా

భారత జీడీపీ వృద్ధి 2025-26 సంవత్సరంలో 6.5 శాతానికి చేరుతుందని మూడీస్ అంచనా వ్యక్తం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.3% వృద్ధి అంచనా ఉంది. ప్రభుత్వం యొక్క అధిక మూలధన వ్యయాలు, పన్ను తగ్గింపులు, వడ్డీ రేట్ల తగ్గింపు వృద్ధికి అనుకూలంగా ఉంటాయని మూడీస్ పేర్కొంది. బ్యాంకింగ్ రంగం పట్ల స్థిరమైన దృక్పథాన్ని ప్రకటించింది, మరియు రుణ ఆస్తుల నాణ్యత మెరుగుపడిందని తెలిపింది. 2024 మధ్య నుంచి భారత ఆర్థిక వృద్ధి నిదానించి, తిరిగి వేగాన్ని పుంజుకుంటుందని మూడీస్ తెలిపింది. 2025-26లో ద్రవ్యోల్బణం 4.5%కి తగ్గొచ్చని అంచనా వేసింది. రుణాల వృద్ధి 11-13% మధ్య ఉండొచ్చని కూడా తెలిపింది. మూడీస్ ప్రకారం, భారత్ ప్రపంచంలోనే వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుంది.

పన్ను ఆదా కోసం ఉద్యోగులు ఈ తప్పు చేస్తున్నారా? 200 శాతం జరిమానా!



భారతదేశంలోని జీతం పొందే ఉద్యోగులు ఇంటి అద్దె భత్యం కింద పన్ను ప్రయోజనాలను పొందడానికి అద్దె రసీదులను సమర్పించాలి. అయితే చాలా మంది పన్ను ఆదా చేసుకోవడానికి నకిలీ రశీదులను సమర్పిస్తారు. తప్పుడు సమాచారం ఇచ్చే వారిపై ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ నిశితంగా నిఘా ఉంచుతుందని నిపుణులు అంటున్నారు. పట్టుబడితే అతను లేదా ఆమె ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10 కింద తప్పుగా నివేదించబడిన మొత్తం కంటే 200 శాతం వరకు ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

HRA క్లెయిమ్ ఎలా తనిఖీ చేస్తారు?

ఫారం-16, పాన్ రికార్డులు, కంపెనీ దాఖలు చేసిన పత్రాల ద్వారా ఆదాయపు పన్ను శాఖ %ఒ=ూ% క్లెయిమ్‌లను ధృవీకరిస్తుంది. అటువంటి పరిస్థితిలో నకిలీ రసీదులను సమర్పించకుండా ఉండాలి. లేకుంటే భారీ నష్టాలు సంభవించవచ్చు.

ఇవి నోటీసుకు కారణాలు కావచ్చు:

ప్రయోజనాన్ని పొందడానికి ఎల్లప్పుడూ సరైన పత్రాలను ఉపయోగించండి. లేకుంటే మీరు జరిమానా చెల్లించాల్సి రావచ్చు. మీరు నివారించాల్సిన కొన్ని సాధారణ తప్పులు ఇక్కడ ఉన్నాయి. అద్దె ఒప్పందం లేకపోవడం %-% ఒక వ్యక్తి హెచ్ఆర్ఏ పొందినప్పటికీ, పన్ను శాఖ అడిగినప్పుడు అద్దె ఒప్పందాన్ని సమర్పించలేకపోతే అనుమానం తలెత్తవచ్చు.నకిలీ పాన్ నంబర్ %-% వార్షిక అద్దె రూ.లక్ష కంటే ఎక్కువగా ఉంటే ఉద్యోగులు ఇంటి యజమాని పాన్ నంబర్‌ను అందించాల్సి ఉంటుంది. తప్పు లేదా నకిలీ పాన్ నంబర్ ఇచ్చినట్లయితే దానిని పాన్ వెరిఫికేషన్ సిస్టమ్ ద్వారా సులభంగా పట్టుకోవచ్చు.ఫారం 16 లో లోపం %-% కంపెనీ ఫారం 16 లో HRA కి సంబంధించిన సమాచారాన్ని అందిస్తుంది. ఎవరైనా HRA క్లెయిమ్ చేసి, ఫారం 16 లో దానిని పేర్కొనకపోతే పన్ను శాఖ దానిని పొరపాటుగా పరిగణించవచ్చు. బంధువులకు అద్దె చెల్లించడం %-% తల్లిదండ్రులకు లేదా ట్టబద్ధంగా చెల్లుబాటు బంధువులకు అద్దె చెల్లించడం చఅవుతుంది. కానీ దీనికి బ్యాంక్ బదిలీ, అద్దె ఒప్పందం వంటి పత్రాలు అవసరం. ఇది జరగకపోతే ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు చేయవచ్చు.

మీకు నోటీసు వచ్చినప్పుడు ఏం చేయాలి?

మీకు HRA కి సంబంధించిన ఏదైనా నోటీసు వస్తే ఈ విషయాలను గుర్తుంచుకోండి.

సరైన పత్రాలను సమర్పించండి.

పాన్ వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకోండి.

నోటీసుకు సకాలంలో స్పందించండి.

మధ్యతరగతి ప్రజల కోసం తెచ్చిన కారు! కస్టమర్లు రాకపోయే సరికి షోరూమ్‌లలో ఈగలు తోలుకుంటున్నారు

కార్ల తయారీ కంపెనీగా ఉంది. దేశీయంగా ఉన్నటువంటి మహీంద్రా, టాటా మోటార్స్ కార్లకు పోటీగా ప్రీమియం లుక్, సరికొత్త ఫీచర్స్‌తో పలు మోడళ్లను విక్రయిస్తుంది. ఇటీవల ఫిబ్రవరి నెల ముగిసిన నేపథ్యంలో కంపెనీ తన ప్రసిద్ధ మోడల్ ఆస్టర్ కారుకు సంబంధించిన సేల్స్ వివరాలు వెల్లడించింది. ఎంజీ మోటార్ అమ్మకాలలో ఆస్టర్ ఫెయిల్ మోడల్‌గా నిలుస్తుంది. ఎందుకంటే గత కొంత కాలంగా కస్టమర్ల నుంచి దీనికి ఆదరణ తగ్గుతూ వస్తుంది. కంపెనీ నుంచి విడుదలైన నివేదిక ప్రకారం, ఫిబ్రవరి 2025లో ఎంజీ ఆస్టర్ కేవలం 264 యూనిట్ల అమ్మకాలను మాత్రమే నమోదు చేసింది. అదే గత ఏడాది అనగా 2024 ఇదే ఫిబ్రవరి నెలలో ఇది 1,036 ఆస్టర్ కార్ల విక్రయాలను సాధించింది. ఏడాది ప్రాతిపదికన చూసినట్లయితే 772 యూనిట్లు తక్కువగా అమ్ముడుపోయాయి.

సాధారణంగానే ఆస్టర్ చాలా కాలంగా తక్కువగా సేల్స్‌ను నమోదు చేస్తుండగా, గత నెలలో ఏకంగా భారీగా పడిపోవడంతో ఎంజీ కంపెనీ ఆలోచనలో పడింది. ఈ కారును కంపెనీ 2021లో మార్కెట్లోకి విడుదల చేసింది.

కరోనా తరువాత దేశీయ మధ్యతరగతి వినియోగదారులకు ఘనంగా ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీని తీసుకొచ్చింది.

దీని ఎక్స్‌టీరియర్ ప్రతి ఒక్కరిని కూడా ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రీమియం లుక్‌ను కలిగించడంలో ఇది బాగా ప్రసిద్ధి. కంపెనీ కార్లకు 2019లో బాగా డిమాండ్ ఉంది. ఆ టైంలో కస్టమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి అనేక నాణ్యమైన మోడళ్లను లాంచ్ చేసింది.

హెక్టర్, విండ్సర్ కార్లకు ఆదరణ నేపథ్యంలో అదే నమ్మకంతో ఆస్టర్ కారును తీసుకొచ్చింది. కంపెనీ ఎన్నో అంచనాలు పెట్టుకున్నప్పటికీ భారతీయ కస్టమర్లు ఈ కారును ఆదరించలేదు. కృత్రిమ మేధస్సు ఎతో ఇండియాలో విడుదలైన మొదటి కారు MG ఆస్టర్.

MG ఆస్టర్ అనేది ఒక కాంపాక్ట్ SUV. AI ఆధారిత కారుగా విడుదలైన ఈ మోడల్ పనోరమిక్ సన్‌రూఫ్ ఆప్షన్‌తో వచ్చింది. 4 మీటర్ల కంటే కొంచెం ఎక్కువ పొడవుతో ఉంటుంది. భారతదేశంలో కరోనా క్రమంగా తగ్గుముఖం పడుతున్న సమయంలో మధ్యతరగతి భారతీయ వినియోగదారుల కోసం ఆస్టర్‌ను విడుదల చేసిన ఎంజీ దానిలో అద్భుతమైన ఫీచర్స్‌ను అందించింది. ఇంటీరియర్‌లో డజన్ల కొద్ది లేటెస్ట్ ఆప్షన్స్‌ను అందించారు.

ఇది పవర్డ్ డ్రైవర్ సీటు, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, 10.1 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ ఇంటర్నెట్ కనెక్టివిటీ (i-SMART ఫీచర్స్), లెదర్ ఫినిష్ డ్యాష్‌బోర్డ్, సీట్లు, ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, ప్రమాద సమయంలో లోపల కూర్చున్న ప్రయాణికులను రక్షించడానికి ఎయిర్‌బ్యాగ్స్, 360-డిగ్రీ కెమెరా, ఇ క్ ADAS (అధునాతన డ్రైవర్ సహాయ వ్యవస్థ), ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ మొదలైనవి ఉన్నాయి.

దేశంలో రూ.10 లక్షల ప్రారంభ ధరతో స్టైలిష్ లుక్, అదిరిపోయే ఫీచర్స్‌తో విడుదల చేసినప్పటి కూడా భారతీయ వినియోగదారులను మాత్రం ఇది ఆకట్టుకోలేకపోయింది. దీనికి గల కారణాలు తెలియరాలేదు. ఎంజీ మోటార్ దీని సేల్స్ పెంచడంపై ఇప్పుడు కీలకంగా దృష్టి సారించింది.

డబ్ల్యూపీఎల్ విజేతగా ముంబై ఇండియన్స్

డబ్ల్యూపీఎల్-2025లో భాగంగా ముంబై వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ఢిల్లీపై 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్? నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. అనంతరం 150 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుక పడింది.నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 141 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబై ఇండియన్స్ జట్టు ఈ సీజన్‌కి విజేతగా నిలిచింది. ఈ విజయంతో రెండోసారి ముంబై జట్టు ట్రైటిల్ విన్నర్‌గా నిలిచింది. ముంబై బ్యాటర్లలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66) టాప్ స్కోరర్‌గా నిలిచారు.తుది జట్లు

ముంబై ఇండియన్స్ (ప్లేయింగ్):యాస్తికా భాటియా(వికెట్ కీపర్), హేలీ మాథ్యూస్, నాట్ స్కివర్-బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్(సి), సజీవన్ సజన, అమేలియా కెర్, అమంజోత్ కౌర్, జి కమలిని, సంస్కృతి గుప్తా, షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్‌ఢిల్లీ క్యాపిటల్స్ (ప్లేయింగ్ :మెగ్ లానింగ్ (కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, అనాబెల్ సదర్లాండ్, మారిజానే కాప్, జెస్ జోనాస్సెన్, సారా బ్రైస్ (వికెట్ కీపర్), నికి ప్రసాద్, మిన్ను మణి, శిఖా పాండే, నల్లపురెడ్డి చరణి

ఎస్ఆర్ హెచ్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. స్టార్ ఆల్‌రౌండర్ వచ్చేస్తున్నాడు!

సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కి పెద్ద గుడ్ న్యూస్. టీమిండియా స్టార్ట్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్‌కుమార్ రెడ్డి త్వరలోనే ఎస్ఆర్‌హెచ్ క్యాంప్‌లో జాయిన్ కాబోతున్నాడు.రెండు నెలలుగా ఇంజ్యూరీతో బాధపడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి ఇప్పుడు పర్ఫెక్ట్‌గా ఉన్నాడంటూ నేషనల్ క్రికెట్ అకాడమీ క్లియరెన్స్ ఇచ్చింది. దాంతో ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందుగానే జట్టుతో కలవనున్నాడు.ఐపీఎల్ 2025 మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని జట్ల ప్లేయర్లు తమ తమ ప్రాక్టీస్ క్యాంప్‌లకు చేరుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన భారత ప్లేయర్లు కూడా ఒక్కొక్కరిగా తమ జట్లతో కలుస్తున్నారు. గాయాలపాలయిన టీమిండియా క్రికెటర్లకు కూడా వారి ఫిట్‌నెస్ ఆధారంగా బీసీసీఐ ఐపీఎల్‌కి వెళ్లేందుకు అనుమతి ఇస్తోంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కీలక ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డికి ఫిట్‌నెస్ టెస్టు అనంతరం బెంగళూరులోని ఎన్‌సీఏ ఐపీఎల్‌కి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఐపీఎల్ 2024లో అద్భుత ప్రదర్శన ఇచ్చిన నితీష్ కుమార్ రెడ్డికి టీమిండియాలో అవకాశం దక్కింది. కేవలం టీ20ల్లోనే కాకుండా టెస్టుల్లో కూడా ఛాన్స్ వచ్చింది.భారత్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 సిరీస్‌తో టీమిండియాలోకి అడుగుపెట్టాడు. ఆ సిరీస్‌లో బ్యాట్‌తోనే కాకుండా బంతితో కూడా రాణించాడు. అనంతరం బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ప్లేస్ దక్కించుకుని సెంచరీ కూడా నమోదు చేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడిన నితీశ్ కుమార్ రెడ్డి రెండు నెలల పాటు జట్టుకు దూరమయ్యాడు.ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడే తొలి మ్యాచ్‌కి నితీష్ రెడ్డి అందుబాటులో ఉండనున్నాడు. ఓవరాల్‌గా 15 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన నితీష్ కుమార్ రెడ్డి 11 ఇన్నింగ్స్‌లలో 76 హైయెస్ట్‌తో 303 పరుగులు చేశాడు. అతని ఖాతాలో రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. తొమ్మిది ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో మరింతగా రాణించి 2026లో జరిగే టీ20 వరల్డ్ కప్ జట్టులో స్థానం సుస్థిరం చేసుకోవాలని నితీశ్ కుమార్ రెడ్డి చూస్తున్నాడు.

ఛాంపియన్‌గా ముంబై ఇండియన్స్.. ప్రైజ్ మనీ ఎన్ని కోట్లంటే?

మహిళల ప్రీమియర్ లీగ్- 2025 ఛాంపియన్స్‌గా ?ముంబై ఇండియన్స్ నిలిచింది. శనివారం బ్రౌబోర్న్ వేదికగా జరిగిన ఫైనల్లో 8 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించిన ముంబై ఇండియన్స్ రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రైటిల్‌ను ముద్దాడింది.ఈ ఫైనల్ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. ముంబై బ్యాటర్లలో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 66బీ 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా... నాట్ సివర్ బ్రంట్ (28 బంతుల్లో 30బీ 4 ఫోర్లు) రాణించింది.

కాప్ ఒంటరి పోరాటం..

అనంతరం లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులే చేయగలిగింది. ఢిల్లీ బ్యాటర్లలో ఆల్‌రౌండర్ మరిజాన్ కాప్ (26 బంతుల్లో 40బీ 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేసింది. ఓ దశలో ఢిల్లీని కాప్ ఒంటి చేత్తో గెలిపించేలా కన్పించింది.కానీ ఆఖరిలో కాప్ ఓ భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ కావడంతో మ్యాచ్ ఫలితం తారుమారు అయింది. నాట్ సివర్ బ్రంట్ 3 కీలక వికెట్లతో ఢిల్లీని దెబ్బ తీసింది.

ముంబైకి ప్రైజ్ మనీ ఎంతంటే?

ఈ టోర్నీ విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్‌కు రూ. 6 కోట్లు ప్రైజ్‌మనీగా లభించింది. రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు రూ. 3 కోట్లు నగదు బహుమతి అందనుంది. అదేవిధంగా 523 పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ స్టార్ ఆల్‌రౌండర్ నాట్ స్కివర్ బ్రంట్ ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకుంది. అందుకు గాను 5 లక్షలు నగదు బహుమతి ఆమెకు దక్కింది. పర్పుల్ క్యాప్ విజేతగా నిలిచిన అమీలియా కేర్‌కు కూడా రూ.5 లక్షలు నగదు లభించింది.

ప్రైజ్ మనీ వివరాలు..

విజేత- ముంబై ఇండియన్స్- రూ. 6 కోట్లు
రన్నరప్-ఢిల్లీ క్యాపిటల్స్- రూ.3 కోట్లు
ఆరెంజ్ క్యాప్ విజేత- స్కివర్ బ్రంట్-రూ. 5 లక్షలు
పర్పుల్ క్యాప్ విజేత- కేర్- రూ. 5లక్షలు
మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్- స్కివర్ బ్రంట్(523 పరుగులు, 12 వికెట్లు)-రూ. 5 లక్షలు
ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్-అమన్‌జోత్ కౌర్-రూ. 5 లక్షలు
సీజన్‌లో అత్యధిక సిక్సర్లు- ఆష్లీ గార్డనర్ (18 సిక్సర్లు)- రూ.5 లక్షలు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com